విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం, 28 నవంబర్ 2025 | 8 పేజీలు

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: సంక్షేమ హాస్టల్లో, పాఠశాలలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ రైతుల నుండి ధాన్యం సేకరణ, ప్రజల నుంచి వివిధ అంశాలపై సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణ, గ్రామ మరియు వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా సిటిజన్ సర్వే, సంక్షేమ హాస్టళ్లలో పారిశుధ్యం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ హాజర య్యారు. జిల్లాలలో గంజాయి ఉత్పత్తిదారులు, సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. జిఎస్ డబ్ల్యూఎస్ సిబ్బంది ద్వారా ప్రజలందరికీ ఈ కేవైసీ సర్వే నిర్వహించాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ ద్వారా బియ్యం సేకరణ త్వరగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలలలో కమ్యూనిటీ శానిటేషన్ సెంటర్ల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవ'సాయం' ఏదీ..?

- ఆగేదెలా.. జీవనం సాగేదెలా...
- రైతు ఆత్మహత్యలపై ప్రత్యేక కథనం

విశాలాంధ్ర-పులివెందుల: ప్రభుత్వాలు పాలకులు మారుతున్నా అన్నదాతల తలరాతలు మారలేదు. ఏదో ఒక ప్రాంతంలో సాగు బరువై బతుకు భారమై రైతు నేలకు ఒరుగుతూనే ఉన్నాడు. పొలం, పంట, దిగుబడి ఇవన్నీ రైతు జీవితంలో ముడిపడిన పదాలు. కానీ అదే రైతు జీవితం నేడు ప్రశ్నార్థకంగా మారిపోయింది. ఒకప్పుడు "రైతే దేశానికి వెన్నుముక" అని పెద్ద పెద్ద వేదికలపై ప్రసంగించిన పాలక వర్గాలు, నేడు రైతు ఆత్మహత్యల పెరుగుతున్న సంఖ్యను చూసీ చూడనట్లుగా ఉండిపోవడం మరింత బాధాకరం. గ్రామీణ భారత ఆర్థిక వ్యవస్థకు ప్రాణం రైతే. అతనికి కొద్దో గొప్పో పొలం ఉంటుంది. అక్కడే అతని ఆశలు, అక్కడే అతని కలలు. విత్తనాల నుంచి ఎరువుల వరకు, నాటు నుంచి కోత వరకు అన్నింటికీ ఖర్చే ఖర్చు. వాతావరణం అనుకూలిస్తే కొంత దిగుబడి దక్కుతుంది. కానీ ఆ పంటకు సరైన గిట్టుబాటు ధర దొరకడం అరుదుగా మారిపోయింది. కోత తర్వాత మార్కెట్‌కి వెళ్లి నిలదొక్కుకునే రైతు నేటి వ్యవస్థలో దాదాపు కనిపించడమే లేదు. ఒకవేళ ప్రకృతి ప్రతికూలిస్తే వర్షాభావం, వరదలు, పురుగుల బెడద, ఏది వచ్చినా రైతు నష్టపోతాడు. లాభాలు మాటల్లో మాత్రమే కానీ నష్టాలు మాత్రం సంవత్సరాలు గడుస్తున్నా వెంటాడుతూనే ఉంటాయి. పంటలు పెట్టడానికి అప్పు ఇంట్లో ఆడపిల్లలు పెరిగితే వారి ఖర్చులకు అప్పు, పెళ్లిళ్లకు అప్పు, జీవనావసరాల కోసం మరో అప్పు. ఈ అప్పుల బారినపడిన రైతు జీవితమే అప్పులు తీర్చే పోరాటంగా మారిపోతుంది. ఇక అప్పుదారుల ఒత్తిడి, గౌరవం కోల్పోయిన భావం, కుటుంబ భారం ఇవన్నీ కలిసిపోయి రైతు మనసును కోలుకోలేని స్థితికి తీసుకెళ్తాయి. చివరికి "బతికే మార్గం లేదు" అన్న భ్రమలో ప్రాణాలు తీసుకునే దుస్థితి ఏర్పడుతోంది. ఇదే పరిస్థితి నేటికీ కొనసాగుతోంది. కడప జిల్లాలో తాజాగా చోటుచేసుకుంది. రైతులు అప్పుల బారి తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారు.

ప్రభుత్వాల సంగతి చూద్దాం

ఎన్నికలు దగ్గరవ్వగానే రైతు సంక్షేమం, రుణమాఫీలు, మద్దతు ధరలు అంటూ వాగ్దానాల వెల్లువ కనిపిస్తుంది. కానీ రైతు ప్రాణం పోతే మాత్రం కారణాలు, గణాంకాలు, నివేదికలతో విషయం కప్పిపుచ్చే ప్రయత్నమే జరుగుతోంది. రైతు కోసం ప్రత్యేక కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ఖర్చు చేస్తున్నామంటూ శాసనసభల్లో గోల చేస్తారు కానీ ఈ ఆత్మహత్యల మూల కారణాలపై దృష్టి సారించే తీరు మాత్రం కనిపించడం లేదు. రైతు ఆత్మహత్యలు కేవలం ఒక కుటుంబాన్నే కాదు, ఒక గ్రామాన్నీ, ఒక సమాజాన్నీ కుదిపేస్తాయి. పిల్లల భవిష్యత్తు నశిస్తుంది, ఒక కుటుంబం అంధకారంలోకి నెట్టబడుతుంది. వ్యవసాయం మానేసే మరో తరం రైతులు తయారవుతారు.

ఆగేదెలా.. జీవనం సాగేదెలా..?

రైతు ఈ నేలపై బతికి నిలబడలేకపోతే, ఈ దేశం ఎలా నిలబడగలదు. సమయం ఆసన్నమైంది. రైతు సమస్యలను మాటల్లో కాదు, చర్యల్లో పరిష్కరించే దిశగా ప్రభుత్వాలు కదలాలి. మద్దతు ధరలు, పంట బీమా, సమయానికి రుణాలు, మార్కెట్ పారదర్శకత, ఇవన్నీ కేవలం పథకాలు కాకుండా రైతు జీవితంలో మార్పు తీసుకురావాలి. రైతు బతికితేనే దేశం బతుకుతుందనేది వాస్తవం. ఈ వాస్తవం గుర్తించే రోజు వచ్చే వరకు "ఆగేదెలా.. జీవనం సాగేదెలా?" అని రైతు ప్రతి రోజూ అడుగుతూనే ఉంటాడు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- ఉచిత వైద్య శిబిరం ప్రారంభ కార్యక్రమంలో ఎస్పీ విశ్వనాథ్

విశాలాంధ్ర-కడప: నిరంతరం విధుల్లో ఉండే పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుని తగిన చికిత్స తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ సూచించారు. గురువారం నగరంలోని జిల్లా పోలీస్ సంక్షేమ ఆస్పత్రిలో హైదరాబాద్‌కు చెందిన చిరంజీవి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పి విశ్వనాథ్ ప్రారంభించారు. ఎస్పి మాట్లాడుతూ చిరంజీవి హాస్పిటల్స్‌కు చెందిన అనుభవజ్ఞులైన వైద్యులు తమ వంతు సామాజిక బాధ్యతగా పోలీస్ సిబ్బందికి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యత అని, వారు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని ఎస్పీ అన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు, కంటి చూపు సమస్యలు వంటివి ముందుగానే గుర్తించవచ్చని, ఇది సకాలంలో చికిత్స అందించడానికి, సమస్యలు తీవ్రతరం కాకుండా నిరోధించడానికి సహాయపడుతుందన్నారు. పోలీస్ కుటుంబాలు, రిటైరైన పోలీస్ సిబ్బంది, వారి కుటుంబాలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ వంతు సామాజిక బాధ్యతగా పోలీస్ సిబ్బందికి వైద్య సేవలందించే అవకాశం కల్పించినందుకు హాస్పిటల్ వైద్యులు ఎస్.పి విశ్వనాథ్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఇందులో గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ కోసం ఇ.సి.జి, 2 డి ఇకో, వెరికోసిస్ సమస్యలకు సంబంధించిన డాప్లర్ స్కానింగ్, అలాగే నరాల సంబంధిత సమస్యలను గుర్తించడానికి ఎబిఐ, టిబిఐ వంటి అత్యాధునిక పరీక్షలు నిపుణులైన వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. స్కిన్, ఆర్థో పెడిక్స్, జనరల్ సర్జరీ,

..మిగతా 2లో

వేగవంతంగా ఎలక్టోరల్ రోల్స్

- జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జిల్లాలో "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్ కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయని జేసీ అదితి సింగ్ రాష్ట్ర ఎన్నికల అధికారికి తెలిపారు. గురువారం ఉదయం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్.. ఎన్నికలకు సంబంధించి ఈఆర్‌ఓలు, బీఎల్‌ఓల నియామకం, బిఎల్‌ఓ ఐడి కార్డుల పంపిణీ, కొత్త పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీసీ కార్యక్రమానికి స్థానిక కలెక్టోరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ హాజరయ్యారు. జేసీ అదితి సింగ్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారితో జిల్లా వివరాలు తెలియజేస్తూ.. జిల్లాలో గురువారం ఒక్కరోజు ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బిఎల్వోలు, బిఎల్‌ఓ సూపర్వైజర్లకు "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" ప్రకారం ఓటరు మ్యాపింగ్ చేయడంపై జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 16,48,315 మంది ఓటర్లను మ్యాపింగ్ చేసే ప్రక్రియలో భాగంగా ఇప్పటి వరకు 3,34,154 మంది ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. బిఎల్‌ఓ ఐడి కార్డుల ప్రింటింగ్, పంపిణీకి సంబంధించి జిల్లాలో మొత్తం 1963 బిఎల్‌ఓల వివరాలను ఇప్పటికే అప్డేట్ చేసి విధులను కూడా కేటాయించి 1874 మంది కార్డుల పంపిణీ కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఓటర్ల మార్పులు, చేర్పులకు సంబంధించి ఫ్రాఫార్మా 6, 7, 8 ల ప్రకారం అందిన మొత్తం 32,382 అభ్యంతరాలలో 24,716 క్లియర్ చేచి, 6,920 తిరస్కరించగా 174 వివిధ కారణాల వల్ల పెండింగ్ లో ఉన్నాయన్నారు. ప్రొద్దుటూరు ఈఆర్‌ఓ మార్పునకు సంబంధించిన ప్రతిపాదనను పంపించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 1963 పోలింగ్ స్టేషన్లు ఉండగా.. రేషనలైజేషన్ తర్వాత 2121 పోలింగ్ కేంద్రాల పెంపుదలకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి కొత్తగా 158 అదనపు పోలింగ్ కేంద్రాలకు 120 మంది బిఎల్‌ఓల నియామకం కోసం కూడా ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, ఆర్డీవోలు, ఎన్నికల సంబందిత అధికారులు తదితరులు హాజరయ్యారు.

క్లుప్తంగా

సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి: సిఐ

విశాలాంధ్ర–చాపాడు: విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని అర్బన్ సిఐ రమణారెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని విఆర్ జూనియర్ కళాశాలలో లైంగిక వేధింపుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల లైంగిక వేధింపులు అధికమయ్యాయన్నారు. విద్యార్థి దశ నుంచే వీటిని రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. సెల్ ఫోన్కు దూరంగా ఉండాలన్నారు. అంతర్జాలాన్ని విద్యార్థులు అవసరం మేరకు మాత్రమే ఉపయోగించుకోవాలన్నారు. కళాశాల కరెస్పాండెంట్ వెంకట్ రాముడు, ప్రిన్సిపల్ తిరుమలేష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మండల కమిటీ నిర్మాణాలు చేపట్టాలి

విశాలాంధ్ర–కలకడ: ఎంఆర్పిఎస్ మండల కమిటీ నిర్మాణాలను చేపట్టాలని ఎంఆర్పిఎస్ జిల్లా ఇన్చార్జి కోట దానియేల్ తెలిపారు. పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, మండలంలో ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి నిర్వహించారు. ఎంఆర్పిఎస్, ఎంఎస్పి, కమిటీ నిర్మాణ పరిశీలనలో భాగంగా ఈనెల 16న మందాకృష్ణ మాదిగ జిల్లాకు వస్తున్నారని తెలిపారు. కావున పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఉండే ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ, సీనియర్, మండల నాయ కత్వం నూతన గ్రామ కమిటీలను వేగవంతం చేసి అతి త్వరలోనే మండల కమిటీ నిర్మాణాలు చేపట్టాలన్నారు. మిగతా మండల నాయకత్వం కూడా నిర్మాణాన్ని వేగవంతం చేసి బలోపేతం చేయాలన్నారు. హరినాథ, శ్రీనివాసులు, గంగాధర, రెడ్డయ్య, వెంకటేశ్వర, వెంకటరమణ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

విశాలాంధ్ర–కలకడ: వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. మండలంలోని బాటవారిపల్లి పంచాయతీ హంద్రీనీవా కాలువ సమీపంలో వాహనములను తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి వాహనదారులు తప్పక రోడ్డు భద్రత నియమాలు పాటించి వాహనం నడపాలని సూచించినట్లు తెలిపారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని, వాహనములకు సరైన రికార్డులు పొంది ఉండాలని, సూచించినట్టు తెలిపారు.

రైతన్న మీకోసం.. హాస్యాస్పదం: తులసి రెడ్డి

విశాలాంధ్ర–గోపవరం: ప్రభుత్వం చేపట్టిన 'రైతన్న మీకోసం' హాస్యాస్పదమని, ప్రహసనమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం బద్వేల్ లో మీడియాతో మాట్లాడుతూ రైతులు గిట్టుబాటు ధర లభించక లబోదిబోమంటుంటే రాష్ట్ర ప్రభుత్వం రైతన్న మీ కోసం పేరుతో పంచ సూత్రాలు బోధిస్తాననడం విడ్డూరమన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందన్నారు. ప్రభుత్వం రైతులను ఆర్థికంగా ఆదుకోవాల్సింది పోయి పంచసూత్రాలు బోధిస్తామనడం విడ్డూరమని తులసి రెడ్డి అన్నారు. కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్యుతరాజు, టౌన్ కమిటీ అధ్యక్షులు నరసింహులు, మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామసుబ్బారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, ఐచర్ రమణ, చప్పిడి గంగాధర పాల్గొన్నారు.

భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములు దోపిడి
- రెవిన్యూ యంత్రాంగం సహకారం
- ప్రభుత్వ భూములను సబ్ రిజిస్టర్ కార్యాలయలల్లో దొంగ రిజిస్ట్రేషన్ లో ఆపాలి
- ఆక్రమణకు గురైన భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి
- ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి
- సిపిఐ జిల్లా సమితి డిమాండ్

విశాలాంధ్ర–రాయచోటి రూరల్: అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో భూబకాసురులు రెవిన్యూ యంత్రాంగం సహాయంతో ఏదేచ్ఛగా కబ్జాలు చేస్తున్నారని ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తున్న వ్యక్తులు, వాటిని జిల్లాలో ఉన్నటువంటి సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో దొంగ రిజిస్ట్రేషన్ చేస్తున్న సబ్ రిజిస్టర్ ల పై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్, నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు గురువారం స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి చెందిన విలువైన ఆస్తులను కొంతమంది ప్రభావశీలులు, రియల్ ఎస్టేట్ లాబీలు అధికార పార్టీ నాయకులు అక్రమంగా స్వాధీనం చేసుకుని ప్రజా ప్రయోజనాలను నాశనం చేస్తున్నారని ప్రభుత్వ భూములు పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, ప్రజా సౌకర్యాల నిర్మాణానికి కేటాయించబడాల్సి ఉండగా, అవి వ్యక్తిగత లాభాల కోసం అన్యాయంగా వినియోగించబడుతున్నాయి. ఈ అక్రమ కబ్జాలు జిల్లా అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా మారాయి. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ భూములపై తక్షణ సర్వే నిర్వహించాలి. అక్రమ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి జిల్లా ప్రజానీకానికి పారదర్శకంగా భూసమాచారం అందుబాటులో ఉంచాలని అక్రమ ఆక్రమణలను తొలగించి ఆ భూములను ప్రజా ప్రయోజనాల కోసం, భూమి లేని నిరుపేదలకు వినియోగించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ భూములను జిల్లాలో ఉన్నటువంటి కొన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో అక్రమంగా దొంగ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని ఈ మధ్యకాలంలో పత్రికల్లో కూడా వరుస కథనాలు వస్తున్నాయని వారన్నారు అలాగే కొన్ని తాసిల్దార్ కార్యాలయలల్లో భూకబ్జాదారులు ఇచ్చే ధనానికి సర్వేర్లు, వీఆర్వోలు చివరికి తాసిల్దార్ సైతం ప్రభుత్వ భూములను కొందరికి దోచిపెడుతున్నారని అలాంటి అధికారుల నిర్లక్ష్యం ఉంటే వారిపై కూడా విచారణ జరిపి చర్యలు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ భూములు ప్రజల సంపద వాటిని కాపాడటం ప్రభుత్వ బాధ్యత,దోచుకున్న వాడికి దోచుకున్నంత కాకుండా జిల్లాలో దళితులు గిరిజనులు బహుజనులు అట్టడుగు వర్గాల వారు చాలా సంవత్సరాల నుండి తన సొంత కాళ్లపై నిలబడడానికి ప్రభుత్వ భూమిని కేటాయించాలని అనేకమార్లు స్థానిక తాసిల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ అర్హులైనటువంటి వారికి భూమి దక్కడం లేదని వారి దరఖాస్తులు ఆయా కార్యాలయాల్లో చెత్త బుట్టలో పడిపోతున్నాయని రాబోయే రోజులలో అర్హులైన పేదలందరికీ నివాసాలు నివాస స్థలాలు తన సొంత కాళ్ళ మీద వారు నిలబడ్డానికి వ్యవసాయ భూమి వారికి వచ్చేంత వరకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పోరాటం కొన సాగిస్తుందని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి, సిపిఐ పట్టణ నాయకులు జగన్ బాబు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర–కొండాపురం: ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుండి అన్నదాతకు అండగా నిలుస్తూ వారి సంక్షేమం కోసం పెద్దపీట వేస్తుందని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని బెడుదూరు, బురుజుపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లో భాగమైన అన్నదాత సుఖీభవ -పిఎం కిసాన్ పథకంలో ప్రతి రైతుకు పెట్టుబడి సాయంగా సంవత్సరంనకు 20 వేల రూపాయలు అంద చేయడం జరుగుతుందని వివరించారు. అదేవిదంగా రైతుల కోసం ప్రభుత్వం తీసుకు వచ్చిన ఏపీ ఎఐ ఎమ్ఎస్ యాప్ నందు అధికారులు ప్రతి రైతు వివరాలు నమోదు చేయాలని, రైతుల మొబైల్ ఫోన్లలో యాప్ ఇన్ స్టాల్ చేసి వారికి అవగాహన కల్పించాలని సూచించారు. యాప్ నందు ప్రభుత్వ పథకాల వివరాలు, వర్షపాత, భూసార పరీక్షలు, ఈ క్రాప్, ఉద్యానవన శాఖ, పశు సంవర్ధక శాఖ వివరాలు అందుబాటులో ఉంటాయని వివరించారు. మండల ఇంచార్జ్ శివనారాయణ రెడ్డి, యర్రగుంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగరాజు, వ్యవసాయ అధికారులు రామమోహన్ రెడ్డి, రామాంజనేయులు రెడ్డి, ఎంపీడీఓ నాగ ప్రసాద్, సి. రామచంద్ర రెడ్డి, అరుణ్ కుమార్ రెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి..

మొదటి పేజీ తరువాయి

ఎండోవాస్క్యులర్ సర్జన్ తదితర స్పెషలిస్ట్ వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. డా.సంజీవ రావు (జనరల్, వెరికోస్ సర్జన్), డా.శిల్ప పొన్నాడ (డెర్మటాలజి), డా.కె.కృష్ణవంశీ (ఆర్థో), డా.జయశ్రీ (జనరల్ సర్జన్), డా.సిద్దార్థ రెడ్డి (జనరల్ సర్జన్) శిబిరంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి (అడ్మిన్) ప్రకాష్ బాబు, ఎ.ఆర్ అదనపు ఎస్పి రమణయ్య, ఎఆర్ డిఎస్పి నాగేశ్వర రావు, పోలీస్ యూనిట్ డాక్టర్ డా.రేష్మ, ఆర్ఐ శ్రీశైల రెడ్డి, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుర్రంకొండను పీలేరు డివిజన్‌లో కలపడం అన్యాయం

విశాలాంధ్ర–గుర్రంకొండ: పీలేరు డివిజన్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉన్నప్పటికీ గుర్రంకొండ మండలాన్ని పూర్వం లాగా మదనపల్లి డివిజన్ లోనే ఉంచాలని , లేదంటే మండల ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతారని, నాయకులు పునరాలోచన చేసి తిరిగి మదనపల్లి డివిజన్ లోనే గుర్రంకొండ ను కొనసాగించేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని శేషాద్రి నాయుడు అన్నారు. గుర్రంకొండ మండల చివరి నుండి పీలేరు వెళ్లాలంటే ప్రజలు మూడు బస్సులు మారి వెళ్లాలని, దూరం కూడా ఎక్కువ అని, ఇది ప్రజల పక్షాన నిలిచి పరిపాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వానికి మంచిది కాదని, మండల ప్రజల ను ఇబ్బందుల కు గురి చేయకుండా కూటమి నాయకులు పునరాలోచన చేసి గుర్రంకొండ మండలాన్ని మదనపల్లి డివిజన్ లో కలిపేలా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా జన్నె హరిబాబు, S/o జన్నె నరసింహులు, కోటగుండ్లపల్లి గ్రామం, H/o బొమ్మన చెరువు, మదనపల్లె మండలం లోను నిమిత్తం నా క్లైయింట్ టైగెర్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్, మదనపల్లె బ్రాంచి ఆఫీసును సంప్రదించి ఉన్నారు. కాగా సదరు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ మూల పత్రపు లింకు డాక్యుమెంట్లు నెం.2999/2009, 5641/2009, 2482/2006 (సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, మదనపల్లె) తన ఇంటి నుంచి ఆటోలో మదనపల్లెకి వస్తు వుండగ పై తెలిపిన డాక్యుమెంట్స్ దారి పోయినవని, సదరు డాక్యుమెంట్లు ఎంత వెతికినా దొరకలేదని మదనపల్లె తాలూకా పొలిసులకు ఫిర్యాదు చేసి వెతికిన సదరు డాక్యుమెంట్లు దొరకనందున పోలీసు వారు కూడా సర్టిఫికేట్ 08.11.2025 న మంజూరు చేసారు. కావున సదరు డాక్యుమెంట్లు ఎవరి వద్దనైన ఉన్న ఎడల లేక ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తి పై ఎవరికైనా ఏ విధమైన హక్కులు గాని, ఆడమానములు, అగ్రిమెంట్లు, క్లైయిములు, కోర్టు అటాచ్ మెంట్లు, ఇంకేదైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ దినము నుండి 15 రోజుల లోపు నాకు గాని లేక ట్రైగెర్ క్యాపిటల్ ప్రైవేటు లిమిటెడ్ వారికి గాని వ్రాతపూర్వకముగా తెలుపవలసినదిగా కోరడమైనది. ఆ తర్వాతి క్లైయిములకు టైగెర్ క్యాపిటల్ ప్రైవేటు లిమిటెడ్, మదనపల్లె బ్రాంచ్ బాధ్యత వహించదు.

షెడ్యూలు: అన్నమయ్య జిల్లా, మదనపల్లె సబ్ డి.. మదనపల్లె మండలం, మదనపల్లె మునిసిపాలిటీ ఏరియాకు చేరిన మదనపల్లె గ్రామం వార్డ్ నెం.09, పెంచుపాడు రోడ్డు ఎక్స్టెన్షన్లో, డోర్ నెం. 9-116-4-B-41 రుకు సమీపములో సర్కారు పుంజ స.నెం.232 రు పైకి గల బిడువు జాగాకు చెక్కుబంది: తూర్పు: నాగరాజ నాయక్ ఇల్లు, పడమర: ఆర్. నారాయణ బిడువు జాగా, ఉత్తరం: గూడుపల్లి నరసింహులు దక్షిణం: రోడ్డు, ఈ మధ్య కొలతలు: తూర్పు పడమర 22 అడుగులు, ఉత్తరం దక్షిణం: 33 అడుగులు ఈ కొలతలు గల 726 చ అ లేక 80.66 చదరపు గజములు బిడువు జాగా,

ఎం.హరీష్, అడ్వకేట్,
డి.నెం.100, ఫస్ట్ ఫ్లోర్, ప్రకాషంరోడ్డు, తిరుపతి.
సెల్: 99499 95779, 95020 89299

జ్ఞాపకాల నీడలో మరపురాని కృత్రిమ చెరువులు

విశాలాంధ్ర–తొండూరు: వ్యవసాయ పంటల సాగు కోసం ఏర్పాటు చేసుకున్న కృత్రిమ చెరువులు మరపురాని జ్ఞాపకాలుగా మిగిలాయి. వ్యవసాయమే ఈ దేశానికి వెన్నెముక. రైతు చెమట ధారలే ఆహార ధాన్యాలుగా మారుతాయి. కానీ పంటలు పండాలంటే ప్రథమంగా కావలసింది నీరు. పులివెందుల ప్రాంతం ఎన్నేళ్లుగానో ఈ నీటి కోసమే అల్లాడిన భూభాగం. బోర్లు వేసి అప్పుల్లో మునగడం, వేల అడుగుల లోతు తవ్వినా గంగ కనిపించకపోవడం అన్నీ రైతుల కన్నీటి కథలే. అలాంటి పరిస్థితుల్లో రైతులు ఆశతో పట్టుకున్న దారి కృత్రిమ చెరువులు. అరకొర నీటిని అయినా నిల్వ చేసుకోవాలని, కనీసం ఒక పంట అయినా పండాలని రైతులు తమ భూముల్లో కృత్రిమ నీటి నిల్వ కుంటలను తవ్వడం ప్రారంభించారు. ప్రభుత్వం కూడా వీటి కోసం ఆర్థిక సహాయం అందించడంతో ఒక సమయంలో పులివెందుల ప్రాంతం అంతా చిన్నచిన్న చెరువులతో కళకళలాడింది. క్రమేణా ఇవే రైతులకు ఊపిరి పట్టాయి%ొ% పంటలకు జీవం పోశాయి. అంతలోనే అదృష్టం రైతుల వైపు తిరిగింది. చిత్రావతి ప్రాజెక్టుకు కృష్ణా జలాల చేరిక పులివెందుల నీటి శాయశక్తులను పూర్తిగా మార్చేసింది. వాగులు, వంకలు, చెరువులు, గొట్టపు బోర్లు ఎక్కడ చూసినా నీరు అందుబాటులోకి వచ్చింది. పాతాళంలో 2000అడుగుల లోతు చేసినా దొరకని గంగ, ఇప్పుడు 100అడుగులకే చిరునవ్వు చిందిస్తోంది. బోర్లలో నీరు పుష్కలంగా, పొలాల్లో పచ్చదనం విరాజిల్లుతోంది. ఇలా నీటి సమస్య పూర్తిగా పరిష్కారమైన నేపథ్యంలో కృత్రిమ చెరువులు ఇప్పుడు అవసరం తగ్గాయి. కానీ ఒకప్పుడు వేలాది రైతుల కుటుంబాలను కాపాడిన ఆ కృత్రిమ చెరువులు పులివెందుల వ్యవసాయ చరిత్రలో ప్రత్యేక గుర్తింపుగా నిలిచిపోయాయి. నీటి కోసం అల్లాడిన రోజుల్లో రైతులకు ఆధారంగా నిలిచిన ఈ నీటి నిల్వలు నేటికీ మరపురాని గుర్తులుగానే రైతులు గుర్తిస్తున్నారు.

ప్రొద్దుటూరు పురపాలక సంఘము

ఆర్.ఓ.సి. నెం.1882/2019–ఇ1, తేది:27.11.2025

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు నోటీసు నెం.76 to 80 / 2025-26 / E1, dt: 27.11.2025 & 68, 69, 71, 75 / 2025`26 / E1, dt: 18.11.2025 (2nd Call), dt: 27.11.2025

ప్రొద్దుటూరు పురపాలక సంఘము – సాధారణ నిధుల క్రింద రూ.46.50 లక్షలతో 9 పనులు చేపట్టుటకు అర్హులైన వారి నుండి టెండర్లు ఆన్‌లైన్‌లో పిలువడమైనది. షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 28.11.2025 ఉ॥ 10.00 గంటల నుండి, షెడ్యూలు డౌన్‌లోడింగ్ ఆఖరు తేది: 04.12.2025 సా॥ 3.00 గంటల వరకు, షెడ్యూలు స్వీకరించుటకు ఆఖరు తేది: 04.12.2025 సా॥ 3.30 గంటల వరకు అర్హత ప్రమాణాలు, నియమ నిబంధనలు తదుపరి వివరముల కొరకు నందు 'ఇ' ప్రొక్యూర్‌మెంటు ప్లేస్‌లో పొందవచ్చును.

కాంటాక్ట్ సెల్ నెం. 9849908181 – మునిసిపల్ ఇంజనీరు, ప్రొద్దుటూరు మునిసిపాలిటీ, ప్రొద్దుటూరు.

కమీషనరు,
ప్రొద్దుటూరు పురపాలక సంఘము

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

విశాలాంధ్ర-మైలవరం: సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జమ్మలమడుగు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం ఉదయం మండలంలోని కర్మలవారి పల్లె గ్రామంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెరవాణుల్లో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి, సర్పంచ్ పుల్లారెడ్డి పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం

- ఘనంగా టిడిపి మండల కమిటీ ప్రమాణస్వీకారం - ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి, పరిశీలకులు చిట్టి బాబు

విశాలాంధ్ర-కడప: కష్టకాలంలో పసుపు జెండా మోసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఇవ్వాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు, పరిశీలకులు చిట్టిబాబు అన్నారు. గురువారం రాజంపేట పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో నియోజకవర్గ వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సమాజమే దేవాలయం.. ప్రజల దేవుళ్ళు అనే నినాదంతో స్వర్గీయ ఎన్టీ రామారావు పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు బడుగు బలహీన వర్గాల వారికి, పార్టీ కోసం పనిచేసిన వారికి సముచిత స్థానం కేటాయించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అందులో భాగంగానే యోజకవర్గంలోని సుండుపల్లి మినహా అన్ని మండలాల వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ముందుగా మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, గ్రామ అధ్యక్షులు చేత ప్రమాణం చేయించారు. అనంతరం చమర్తి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులకు కృషి చేయాలని ఆయన సూచించారు. పార్టీ కష్టపడిన వారిని తప్పకుండా గుర్తిస్తుందని ఆయన తెలియజేశారు. ఎన్నికైన నూతన మండల రథసారథులు పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని అనంతరం చమర్తికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నాయకులు చమర్తి జగన్ మోహన్ రాజును ఘనంగా సత్కరించారు. రాష్ట్ర పార్టీ సభ్యులు, పార్లమెంట్ కమిటీ సభ్యులు, అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇన్చార్జ్‌లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ వివిధ రకాల అనుబంధ సంఘాల అధ్యక్షులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ రీల్

పౌష్టికాహారంతోనే మెరుగైన ఆరోగ్యం

విశాలాంధ్ర-కలకడ: పౌష్టికాహారం తీసుకుంటేనే మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ రెడ్డిసర్ధజ్ తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వాల్మీకిపురం పరిధిలోని మహల్ సెంటర్ గడి అంగన్వాడీ కేంద్రంలో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం 2025 కార్యక్రమం నిర్వహించారు. పిల్లలు పెరుగుదల గురించి, గర్భిణులు, ప్రసూతి తల్లు లకు ఐఎసిఎఫ్ గురించి అవగాహన కల్పించారు. పరిసరాలలో దొరికే ఆకుకూరలు, కూరగాయలు, రాగులు, సజ్జలు, జొన్నలు మనం తినే ఆహారంలో నిత్యం ఉండేలా చూడాలని అన్నారు. మహిళా పోలీస్, ఆరోగ్య కార్యకర్త, మాల్ సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-చాపాడు: రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి తెలిపారు. మండలంలోని అయ్యవారిపల్లె పంచాయతీ పరిధి తిమ్మాయపల్లిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన రైతన్న నీకోసం కార్యక్రమం నిర్వహించారు. పంచసూత్రాలను రైతులకు వివరిస్తూ సూచనలు, మొబైల్ యాప్‌ను క్రమబద్ధీకరిస్తూ రైతులకు వ్యవసాయం పట్ల అవగాహనను కల్పి స్తున్నామన్నారు. నీటి భద్రత, అగ్రిటెక్ నీటి ఆధారిత పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్‌కు ప్రభుత్వ మద్దతు ఉంటుందన్నారు. రైతులకు పూర్తి సమాచారాన్ని వివరించారు. అయ్యవారిపల్లె సర్పంచ్ రహమతుల్లా, ఉప సర్పంచ్ నాగన్న, విఎఎ బాబు, నాయకులు కృష్ణయ్య, వీరారెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో రికార్డుల తనిఖీ

విశాలాంధ్ర-చాపాడు: మండలంలోని లక్ష్మీపేట, బద్రిపల్లె గ్రామాలలోని ఆరోగ్య కేంద్రాలలోని అన్ని రకాల రికార్డను జిల్లా ప్రోగ్రాం మానిటరింగ్ అధికారి నాగశశిభూషణ్ రెడ్డి తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఆరోగ్య సేవలు, అంతర్జాలంలో నమోదు ప్రక్రియ, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్య సిబ్బంది నైపుణ్యతను పరిశీలించాన్నారు. కౌమార దశలో ఉన్న బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించే విధంగా చేయాలన్నారు. జిల్లా ప్రోగ్రామ్ అధికారి నారాయణ, డిపిహెచ్ శాంతిలత, ఎంఐఎస్ అధికారి రాజశేఖర్, ఆరోగ్య విస్తరణ అధికారి రాఘవ య్య, ఆశానోడల్ పర్సన్ సుకన్య, సూపర్ వైజర్లు ప్రసాద్, భవాని, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

టెట్‌పై రివ్యూ పిటిషన్ వేయాలని ఎమ్మెల్యేకు వినతి

విశాలాంధ్ర-పుల్లంపేట: టెట్ పరీక్షపై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కోరుతూ ఎన్టియు నాయకులు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్మం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్టియు నాయకులు పిల్లి రామకృష్ణ, సయ్యద్సర్తాజ్ హుస్సేన్ మాట్లాడుతూ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ టీచర్ ఎడ్యు కేషన్ నిబంధనల ప్రకారం 2010 నుంచి ఉపాధ్యాయ అర్హత పరీక్ష చట్టం వచ్చిందన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు చట్టం రాక మునుపు కూడా నియమి తులైన ఉపాధ్యాయులందరూ అర్హత పరీక్ష ఉత్తీర్ణులు అవ్వాల్సిందేనని లేకుంటే వారిని ఉద్యోగం నుంచి తొలగించడం జరుగుతుందని తీర్పు ఇవ్వడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసేటట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు.

తమలపాకు తోటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె: తమలపాకు తోటలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే చీడ పీడలను తట్టుకొని అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉందన్నారు వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం వెంకటరమణ గూడెం శాస్త్రవేత్తలు డాక్టర్ నాగలక్ష్మి, ఆదర్శ, రంగనలు. గురువారం ఊటుకూరు కెవికె ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ మానసతో పాటు వెంకటర వెంకట రామన్న గూడెం శాస్త్రవేత్తలు మండల పరిధిలోని కోలుములపల్లి గ్రామంలోని తమలపాకు తోటలను పరిశీలించారు. తమలపాకు రకం స్వర్ణక పూరి యొక్క ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించి తమలపాకుల తోటల్లో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులను, చీడ, పీడల సమగ్ర యాజమాన్యంపై పలు రకాల సలహాలు సూచనలు అందజేశారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర-పెద్దమండ్యం: మండలంలోని కలిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటరులు ప్రత్యేక క్యాంప్ ప్రిన్సిపాల్ అమరేంద్ర కుమార్, ఎన్ఎస్ఎస్ పిఓ వెంకటనరసయ్య ఆధ్వర్యంలో ఓబన్నన్నగారి పల్లెలో ఘనంగా నిర్వహించారు. ఈ క్యాంప్ ఏడు రోజులు పాటు జరుగుతుంది. ప్రిన్సిపాల్ అమరేంద్ర కుమార్ మాట్లాడుతూ వాలంటీర్లు అందరూ సేవా భావాలు అలవడతాయి అని చెప్పారు. వెంకటనరసయ్య మాట్లాడుతూ వాలంటీర్లుకు పరిసరాల పరిశుభ్రత గురించి, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం అలవడతాయని, వారం రోజుల పాటు మొక్కలు నాటడం, ఆరోగ్యంపై అవగాహన, పరిసరాల పరిశుభ్రత, వ్యాధులు ప్రబలకుండా అవగాహన కల్పించామన్నారు. పంచాయతీ సెక్రటరీ శైలజ, అధ్యాపకులు రవీంద్ర, ముస్తఫా, అంజి, స్కూల్ హెడ్మాస్టర్ మాధవ్, పాల్గొన్నారు.

అద్భుత ప్రతిభ కనబరిచిన ఎన్‌సిసి క్యాడెట్లు

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె: అడ్వెంచర్ క్యాంపులు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రధాన ఆచార్యులు డాక్టర్ రవీంద్రనాథ్ అన్నారు. నవంబర్ నెల 10వ తేదీ నుండి 21 తేదీ వరకు మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో జాతీయస్థాయిలో నిర్వహించబడిన రాక్ క్లైమ్బింగ్ క్యాంపులో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని ప్రతిభ కనబరచిన ఎన్.సి.సి క్యాడెట్లు బీఎస్సీ కంప్యూటర్స్ సైన్స్ విద్యార్థి సయ్యద్ అలీ, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థి మహమ్మద్‌లను కళాశాలలోని ప్రిన్సిపల్ ఛాంబర్ నందు అభినందించడం జరిగింది. ఎన్.సి.సి అధికారి కెప్టెన్ డాక్టర్ నీలయ్య మాట్లాడుతూ విద్యార్థులు అడ్వెంచర్ కాంపుల్లో పాల్గొనడం ద్వారా ఒత్తిడిలను ఎదుర్కొనే సామర్థ్యం పెంపొందడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధిస్తారని అన్నారు. ఎన్.సి.సి అధికారి లెఫ్టినెంట్ మహేష్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, క్యాడెట్లు పాల్గొన్నారు.

సంఘటన్ సుజన్ అభియాన్ కమిటీ జిల్లా పర్యటన ప్రారంభం

విశాలాంధ్ర-మైదుకూరు: కాంగ్రెస్ బలోపేతం కోసం సరైన నాయకత్వం కలిగిన డిసిసి అధ్యక్షులను ఎన్నుకోవడానికి సంఘటన్ సుజన్ అభియాన్ కమిటీ జిల్లాకు రావడం జరిగింది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి సరైన నాయకత్వాన్ని ఎన్నుకుంటారు. ఏఐసీసీ అబ్జర్వర్ కన్యాకుమారి పార్లమెంటు సభ్యులు విజయ్ వసంత్ ఆధ్వర్యంలో జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ కమిటీలో ఏపీసీసీ నుండి లీగల్ చైర్మన్ సోమశేఖర్, ఉపాధ్యక్షులు నరసింహులు సభ్యులు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు అనగా మైదుకూరులో కడప రోడ్డులో ఉన్న షాదీఖానాలో సమావేశం నిర్వహించడం అయినది. డిసిసి అధ్యక్షులు విజయ జ్యోతి పాల్గొన్నారు. డిసిసి మాజీ అధ్యక్షులు జి.శ్రీరాములు, చాపాటి రామ సుధాకర్ రెడ్డి, అన్ని మండలాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణను అడ్డుకోండి

విశాలాంధ్ర-మైలవరం: మండలంలోని తలమంచిపట్నం గ్రామంలో ఉన్న పిన్నయ్య చెరువు ఆక్రమణకు గురవుతోందని ఆక్రమణను అడ్డుకోవాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు రైతు సుమంత్ బాబు గురువారం సాయంత్రం విలేఖరులకు తెలిపారు. స్పందించిన జిల్లా కలెక్టర్ సమస్యను పరిష్కరించాలని జిల్లా నీటి పారుదల శాఖ పర్యవేక్షణ అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై విశాలాంధ్ర ప్రతినిధి మండల తహసీల్దార్ లక్ష్మీనారాయణను వివరణ కోరగా చెరువు ఆక్రమణ కు గురి అవుతోందన్న విషయం తమ దృష్టికి వచ్చిందని దీనిపై సరిహద్దులు ఏర్పాటు చేయాలని మండల సర్వేలను ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటికే విలేజ్ రెవెన్యూ అధికారి, మండల సర్వేయర్ చెరువును పరిశీలించారని కలెక్టర్ ఆదేశాల మేరకు సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. చెరువు ఆక్రమణను అడ్డుకోకపోతే భవిష్యత్తులో పిన్నయ్య చెరువు ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని తలమంచి పట్నం రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ,నిర్లక్ష్యం వహించకుండా వెంటనే సర్వే చేసి సరిహద్దులు ఏర్పాటు చేయాలనీ కోరుతున్నారు.

ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గోపవరం: బద్వేలు పట్టణంలో అనుమతులు లేని ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ డిమాండ్ చేశారు. జిల్లా వైద్య శాఖ అధికారులను పలుమార్లు కోరిన వైద్యశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభాకర్ మాట్లాడుతూ పట్టణంలో అనుమతులు లేని హాస్పిటల్‌లపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనుమతులు లేని ప్రైవేట్ ఆసుపత్రులను సీజ్ చేసి డాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ బద్వేల్ పట్టణ అధ్యక్షులు మునిరత్నం చంద్రలు పాల్గొన్నారు.

స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో మార్మోగిన చెన్నూరు

విశాలాంధ్ర-చెన్నూరు: స్థానిక బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి తృతీయ వార్షికోత్సవాన్ని కమిటీ వారు ఎంతో ఘనంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప అను నామస్మరణతో గ్రామంలోని పురవీధులు మార్మోగాయి. తెల్లవారుజాము నుండి స్వామి వారికి అభిషేకాలు, పూజలు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం 1:30నిమిషాలకు స్వామివారి బ్రహ్మోత్సవాన్ని నిర్వహించారు. గ్రామంలోని పురవీధుల గుండా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం జరిగింది. మహిళల్లో అధిక సంఖ్యలో దీపాలు పట్టుకొని నిలబడ్డారు. కన్నె స్వాములు కలశాలతో నిలబడి అయ్యప్ప స్వామినీ స్మరించుకుంటూ పురవీధుల గుండా తిరిగారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.

డిఎమ్‌డబ్ల్యూఓను కలిసిన ముస్లిం మత పెద్దలు

విశాలాంధ్ర-పులివెందుల: కడప కలెక్టరు కార్యాలయంలో డిఎమ్‌డబ్ల్యూవోను పులివెందుల మత పెద్దలు, ధర్మపండితులు గురువారం కలిశారు. వైసిపి ఆర్గనైజింగ్ జిల్లా సెక్రటరీ నూరుల్లా మాట్లాడుతూ ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆదేశాల అనుసారంగా పులివెందులలోని ప్రతి మసీదు ఆస్తులను వక్ఫ్ బోర్డ్‌లో భద్రపరుచుకునే ప్రక్రియపై కలిశామన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని ఎన్ని మసీదులు వక్ఫ బోర్డ్‌లు రిజిస్టర్ అయ్యాయి, ఇంకా ఎన్ని బ్యాలెన్స్ ఉన్నాయి, మసీదు స్థలాలు రిజిస్టర్ అయ్యాయా లేదా ఒకసారి వివరించాలని కోరామన్నారు. డిఎండబ్ల్యూఓ సానుకూలంగా స్పందిస్తూ అన్ని వివరాలు తెలిపారన్నారు. ప్రతి ముస్లిం సోదరుడు మసీదు స్థలాలను వక్ఫ్ బోర్డులో రిజిస్టర్ చేయించి భద్రపరచే కార్యక్రమంలో పాలుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనం కొత్తవి విడుదల చేసే పక్రియను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని వక్ఫబోర్డు ఇన్‌స్పెక్టరు వసీం కోరినట్లు నూరుల్లా వెల్లడించారు. డిఎమ్‌డబ్ల్యూవోను కలిసిన వారిలో అబ్దుల్ కలాం మౌలానా మరియు అబ్దుల్లాహ్ మౌలానా, ఆఫీస్ రజాక్ సాబ్, పట్టణ వైసీపీ ముస్లిం అధ్యక్షుడు షబ్బీర్ ఇలియాజ్ మహబాషా తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

కాకర్లవారిపల్లి పరిధిలో విద్యుత్ కోత: ఎఇ

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: విద్యుత్ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఓబులవారిపల్లి మండల పరిధిలోని కాకర్లవారిపల్లి పరిధిలో విద్యుత్ లైన్లకు మరమ్మతులు, మరోక పక్క రూరల్ డెవలప్మెంట్ స్కీమ్ కింద కొత్తగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్న కారణంగా శుక్రవారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ కోత ఉంటుంది కాకర్లవారిపల్లి పరిధిలోని విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఎఇ కిరణ్‌కుమార్ కోరారు.

చావుకు బంధువులైన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు మల్లెల నారాయణ అనే వృద్ధుడు మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి గురువారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, ఈశ్వర్, వర్ధన్ రెడ్డి, కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిషెట్టి వెంకటలక్షుమ్మ, సుమన్ బాబు, ప్రసన్న కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే 82972 53484, 9182244150 అనే ఈ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

అటల్ శిక్షణను ఆకస్మికంగా సందర్శించిన సుదర్శన్

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి పట్టణం మాస పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించబడుతున్న అటల్ టింకరింగ్ పాఠశాలల వర్క్ షాప్ ను యూనిసెఫ్ ప్రతినిధి సుదర్శన్ గురువారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. వర్క్ షాప్ లో ఆటల్ టింకరింగ్ పాఠశాలల ఉపాధ్యాయులు రూపొందిస్తున్న ప్రాజెక్టులను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అటల్ టింకరింగ్ ప్రయోగశాలలలో అటల్ క్యాలెండర్‌ను అనుసరించి క్రమము తప్పకుండా విద్యార్థులతో ప్రాజెక్టులు చేయించాలని ఆయన సూచించారు. ఉపాధ్యాయులు నిర్వహించిన ఈ కార్యక్రమాలను ప్రధానోపాధ్యాయులు ప్రతినెలా మానిటరింగ్ చేసి లీఫ్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఒక నెలలో జరిపిన కార్యక్రమాలనన్నింటినీ అటల్ డాష్ బోర్డులో తప్పనిసరిగా పొందుపరచాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆటల్ ఇన్నోవేషన్ మిషన్, రాష్ట్ర సమగ్ర శిక్ష, యూనిసెఫ్ ఈ కార్యక్రమాలను సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏఎంఓ అసదుల్లా, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, రిసోర్స్ పర్సన్స్ ఆంజనేయులు, వేణుగోపాల్ రెడ్డి, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

జగన్ నోరు తెరిస్తే అన్నీ అపద్దాలే..

- రైతు కష్టాలపై చూపేదంతా కపటనాటకం - చైర్మన్లు అమర్‌నాథ్, రామసూరారెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: వైసిపి అధినేత జగన్ నోరు తెరిస్తే చాలు అన్నీ అపద్దాలే చెబుతారని పులివెందుల, సింహాద్రిపురం వ్యవసాయ మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్లు గడ్డం అమర్‌నాథ్ యాదవ్, రామసూరారెడ్డిలు విమర్శించారు. పులివెందుల ప్రాంతంలోని పలు అరటి తోటలను గురువారం వారు స్వయంగా పరిశీలించారు. అనంతరం గడ్డం అమర్నాథ్ యాదవ్ మాట్లాడుతూ "పులివెందుల ప్రాంతంలో వేలాది మంది రైతులు అరటి సాగుపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. గత ఐదేళ్లుగా ధరలు లేక, పంట నష్టపోయి కుమిలిపోతున్నా, అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి ఒక్క రోజు కూడా కన్నెత్తి చూడలేదన్నారు. ఇవాళ అధికారం పోయిన తర్వాత, కేవలం తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి, ప్రజల్లో సానుభూతి పొందడానికి ఆయన అరటి రైతుల వద్దకు వచ్చారన్నారు. ఆయన చెబుతున్న అరటి ధరలు, హామీలన్నీ నిస్సందేహంగా అబద్ధాలే అని ఈ పులివెందుల ప్రాంత రైతులే ముక్తకంఠంతో చెబుతున్నట్లు అమర్‌నాథ్ వెల్లడించారు. రైతులను ఇంత దారుణంగా మోసం చేసిన నాయకుడు చరిత్రలో లేరన్నారు. రామసురా రెడ్డి మాట్లాడుతూ: అధికారంలో ఉన్నప్పుడు జగన్ ఏ రోజూ రైతుల పట్ల ప్రేమ చూపించలేదన్నారు. ఇప్పుడు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. ఆయనకు రైతుల కష్టం కంటే తన రాజకీయ లబ్ధి మాత్రమే ముఖ్యమన్నారు. అందుకోసమే ఈ ప్రాంత రైతులను కేవలం రాజకీయ పావుగా వాడుకుంటున్నారని తెలిపారు. ఐదేళ్ల అధికారంలో ఉండి అరటి కొనుగోలుకు శాశ్వత పరిష్కారం చూపకపోవడం ఆయన నిర్లక్ష్యానికి, కపట ప్రేమకు నిదర్శనమన్నారు. రైతులను ఇకనైనా తప్పుదోవ పట్టించడం మానుకోవాలని హితవు పలికారు. రైతులు జగన్ మోహన్ రెడ్డిపై ఉన్న నమ్మకాన్ని కోల్పోయారని, ఆయన ప్రకటనలు ఇకపై నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు.

రాయల్ కాపునాడు రాయలసీమ ప్రధాన కార్యదర్శిగా పవన్ కుమార్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాయల్ కాపునాడు రాయలసీమ జిల్లాల ప్రధాన కార్యదర్శిగా ప్రొద్దుటూరుకు చెందిన అంగదాల పవన్‌కుమార్ నియమితులయ్యారు. రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు ఆయనను అధికారికంగా నియమించారు. తనను నియమించి నందుకు ఆయన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ త్వరలోనే రాయలసీమ బలిజ సంఘ నాయకులు మరియు కులస్తులను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలు తెలుసుకొని అవి పరిష్కరించేందుకు నావంతు కృషి చేస్తానని అన్నారు.

ఆపన్నులకు సాయపడదాం

విశాలాంధ్ర-వేంపల్లి: విద్యార్థులు బాగా చదువుకుని దేశానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా తయారు కావాలని ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరుకున్న తర్వాత సమాజంలోని ఆపన్నులకు సాయపడదామని ఉషా కిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బివిస్ రమణారెడ్డి పిలుపునిచ్చారు. తన పుట్టిన రోజును పురస్కరించుకొని పులి వెందులకు చెందిన స్నేహిత అమృతహస్తం సేవా సమితి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మొమ్మెల రాజుకు స్వచ్ఛంద సేవా సంస్థ భవన నిర్మాణం కోసం 25వేల రూపాయల విరాళాన్ని గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అందించారు. రక్తం అవసరమైన వారికి రక్తాన్ని సేకరించడంలోనూ, పేద విద్యార్థులకు ఏపీ ఆర్జేసీ పాలిసెట్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వడం, కోవిడ్ లాంటి విపత్తుల వేళ తన టీం సహాయంతో సేవలందించడంలోనూ రాజు విశేష కృషి చేశారని రమణారెడ్డి కొనియాడారు. రాజు లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు సమాజ సేవకు నడుము బిగించాలని పిల్లలకు ఉద్బోధించారు. అనంతరం రాజును దుశ్శాలువతో సత్కరించారు. రమణారెడ్డి సతీమణి విజయలక్ష్మి, మిత్రులు గుజ్జుల కృష్ణారెడ్డి, ఉపాధ్యాయ బృందము, బోధనేతర పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షుడిగా రమేష్ నాయుడు ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-సుండుపల్లె: టిడిపి మండల అధ్యక్షుడిగా చప్పిడి రమేష్ నాయుడుగా రాజంపేటలో తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇన్చార్జి జగన్మోహన్ రాజు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడుతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వేల సంఖ్యలో సర్లే వచ్చి హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీలో గత 40 సంవత్సరాలుగా పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకే ఈ అవకాశాన్ని మా మా కుటుంబానికి ఇచ్చి మరింత బాధ్యతను పెంచాలని శక్తి వంచన లేకుండా పార్టీ పటిష్టతకు నిరంతరం కృషి చేస్తానని మండల అధ్యక్షుడు చప్పిడి మహేష్ నాయుడు తెలిపారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన పార్టీ పెద్దలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, తో పాటు సహకరించిన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకారోత్సవ మహోత్సవం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండలంలోని పాత బజారులోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ దేవి మండపంలో గురువారం ఉదయం ప్రమాణ స్వీకారోత్సవ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆర్యవైశ్య సంఘం ఆశయ సాధనకు, జాతి కీర్తి ప్రతిష్టలు పెంపొందించుటకు నా పదవి కాలం నందు అకుంఠిత దీక్ష దీక్షలతో పని చేస్తానని వేదికపై అందరి సమక్షంలో భక్తిశ్రద్ధలతో పెండ్యాల విజయ్‌కుమార్ మనస్ఫూర్తిగా ప్రమాణం చేశారు. విజయ్‌కుమార్‌తో పాటు పాలక మండలి సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఛైర్మన్ డూండి రాకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్య సంఘం ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, రాష్ట్ర ఖాది గ్రామీణ పరిశ్రమాభివృద్ధి ఛైర్మెన్ కె కోటేశ్వరచౌదరి, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ డిసిఎంఎస్ ఛైర్మెన్ యర్రగుండ్ల జయప్రకాష్, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్, రాష్ట్ర గ్రీన్ అండ్ బ్యూటిఫ్ కేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ పులెల రమేష్ బాబు, మాజీ సర్పంచ్ మలిశెట్టి మురళీధర్ గౌడ్ తదితరులు పాల్గొని పెండ్యాల విజయ్‌కుమార్‌ను హృదయ పూర్వకంగా ఆశీర్వదించి అభినందించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రమాణ స్వీకార వేదికపైన ముఖ్య అతిథులను విజయ్‌కుమార్ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. క్రమశిక్షణతో పట్టుదలతో అధ్యక్షులుగా ఎన్నికైన విజయ్ కుమార్ది ఉన్నతమైన వ్యక్తిత్వం అని, శాంతమూర్తి అని ముఖ్య అతిథులు ప్రశంసించారు. ప్రమాణ స్వీకార మహోత్సవం విజయవంతానికి సహకరించిన, కృషి చేసిన అందరికీ విజయ్ కుమార్ హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసి అబిమానాన్ని చాటుకున్నారు.

ఉరి వేసుకొని యువతి మృతి

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని నీలకంఠరావుపేట పంచాయతీ గాండ్లపల్లి చెందిన ఆవుల లక్ష్మీదేవి (36)ఇంట్లో ఫ్యాన్ కురేసుకొని మృతి చెందినట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నయి. మృతురాలు లక్ష్మీదేవి రాజంపేట తాలూకా పుల్లంపేట మండలం కేతరాజుపల్లి గ్రామానికి చెందిన కాటం శెట్టి గురయ్యా కాటంశెట్టి సుబ్బలక్ష్మీమ్మ.గారి రెండవ కుమార్తె లక్ష్మీదేవిని అదే గ్రామంలో ఉన్న వెంకటేష్ అనే వ్యక్తితో 2008 వివాహమైంది. అనంతరం వారికి కుమారుడు కిరణ్ తేజ. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం. కుమార్తె 10వ తరగతి చదువుకుంటున్నారు మొదటి భర్త వెంకటేష్ భార్య లక్ష్మీదేవి పుట్టింటివారు. జీవనోపాధి కోసం 2014లో భర్త వెంకటేశు భార్యను లక్ష్మీదేవిని కువైట్‌కి పంపించారు. అక్కడ 4 సంవత్సరాల తర్వాత 2018లో ఇండియా కు కేతరాజు పల్లెకు ఇంటికి వచ్చింది. తర్వాత అదే సంవత్సరంలో మళ్లీ కువైట్ కి వెళ్ళింది. అక్కడ అన్నమయ్య జిల్లా రామాపురం మండలం గాండ్లపల్లి చెందిన సురేంద్ర తో రెండవ వివాహం చేసుకుంది. అనంతరం వారు ఇరువురు కువైట్ నుంచి నాలుగేళ్ల క్రితం రెండోవ భర్త సురేంద్ర ఇంటికి వచ్చారు. వారు మళ్లీ ఇరువురు కువైట్‌కి వెళ్లారు. ఇటీవల లక్ష్మీదేవి రామాపురం మండలానికి వచ్చింది. నాలుగు నెలలుగా భర్త ఇంటికి రాలేదని మన స్వార్థం చెంది ఇంట్లో ఫ్యాన్ కురిచేసుకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. రెండో భర్త అత్తామామలు వెంకటరమణ గంగాదేవిలు ఇంటి వద్ద లేని సమయంలో ఫ్యాన్ కురిచేసుకుని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న విఆర్ఓ పుష్పరాజ్ రామాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు వెంటనే ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. శివపరీక్షకై లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు.

క్లాప్ ఆటోలు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: క్లాప్ ఆటోలు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించాలని ఎక్కడ కూడా ప్రజల నుండి ఫిర్యాదులు అందకుండా ప్రజాసేవ ఎ పరమావధిగా భావించి ప్రజలకు పనిచేయాలని నగరపాలక సంస్థ ప్రజా వైద్యాధికారి సౌదాగిరి రమేష్ అన్నారు. గురువారం నగర పర్యటనలో భాగంగా 33వ డివిజన్ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ. క్లాప్ ఆటో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని చిన్నచిన్న వీధులలో వెళ్ళేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని క్లాప్ ఆటో డ్రైవర్లకు ఆదేశాలు జారీ చేశారు. క్లాప్ ఆటో వీధిలో వెళ్ళినప్పుడు మనం వాడుతున్న స్పీకర్లు తక్కువ సౌండ్ ఉండేలా చూడాలన్నారు. మీరు తిరిగే ప్రాంతంలో ఎక్కడైనా కాలువలలో మురుగు నీళ్లు నిలిచి ఉన్నట్లయితే సంబంధిత అధికారులకు వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. మన కడప స్వచ్ఛ కడపలో భాగంగా నగరంలోని అన్ని డివిజన్‌లను సమస్యలు లేని డివిజన్లుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో నగరాన్ని చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్‌లు శానిటరీ సెక్రటరీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇచ్చి కొత్త వేతనాలు అమలు చేయాలి

విశాలాంధ్ర-కడప రూరల్: కడప ప్రభుత్వ హాస్పిటల్‌లో పనిచేస్తున్నటువంటి సెక్యూరిటీ గార్డులుకు పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్లో ఉన్న మూడు నెలలు రెండు నెలలు వేతనాలు తక్షణమే చెల్లించి కొత్త వేతనాలు అమలు చేయాలని గురువారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ పరిపాలన అధికారి(ఏవో) రంగస్వామి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ జమున ప్రభుత్వాస్పత్రి సీఎస్ఆర్ఎంఓ శ్రీనివాసులుకు ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసి. బాదుల్లా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బాదుల్లా మాట్లాడుతూ కడప ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ పనిచేస్తున్నటువంటి ఒప్పంద సెక్యూరిటీ గార్డ్సుకు వేతనాలు పెండింగ్లో ఉండడం మూలంగా కుటుంబ పోషణ ఇంటి అద్దెలు పిల్లల చదువులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొన్నదని తక్షణమే పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జీవో నెంబర్ 138 ప్రకారం ఎంఓయుతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం 18600 రూ.కనీస వేతనాలు అమలు చేయాలని కార్మికుల వేతనాల నుంచి కటింగ్ చేసిన పిఎఫ్ ఈఎస్ఐ డబ్బులు సక్రమంగా వారి ఖాతాల్లో జమ అయ్యేటట్లు చూడాలని వారాంతపు సెలవులు పబ్లిక్ హాలిడేస్ జాతీయ పర్వదినాలు పండుగదినాలతో పాటు ప్రతి సంవత్సరం 2 జతల యూనిఫామ్ బూట్లు బెల్టు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సునీల్, రిమ్స్ శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

పంట మార్పిడితోనే అధిక దిగుబడి

విశాలాంధ్ర-గుర్రంకొండ: పిడిఎఫ్ వెంకట్ మోహన్ శివ నారాయణ మండలంలో రైతులకు వెల్లి తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణం చేసే పంటలను పండించాలని అలాగే డిమాండ్ కలిగిన పంటలను సాగు చేయడంతో రైతులు అధిక ఆదాయం వస్తుందన్నారు. అలాగే ఈ కేవైసీని ప్రతి ఒక్కరూ చేసుకో ప్రభుత్వం నుంచి వచ్చు సబ్సిడీ ప్రభుత్వ పథకాలను పొందాలని తెలిపారు.

సాగుకు ఊతం అన్నదాత సుఖీభవ

- కర్షకుల ఇంట సిరులు పండాలి - ప్రభుత్వానికి కర్షకులు అండగా నిలవాలి - టిడిపి బాధ్యులు సి.భూపేష్ పిలుపు

విశాలాంధ్ర- ఎర్రగుంట్ల: రైతులకు భరోసా కల్పిస్తూ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పదకాన్ని ప్రారంభించిందని, పంటల సాగు సమయంలో ఖర్చుల నిమిత్తం పెట్టుబడి సాయం కింద రూ 20 వేల చొప్పున ప్రభుత్వం అందజేస్తోందని నియోజకవర్గ టిడిపి బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో రూ.14 వేలు రాష్ట్ర ప్రభుత్వం, రూ.6వేలు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న విషయాన్ని భూపేష్ గుర్తు చేశారు. మండల పరిధిలోని మాలేపాడు, పాత, కొత్త గోపులాపురం గ్రామాలలో గురువారం జరిగిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో భూపేష్ పాల్గొన్నారు. ఆయన రైతులతో మమేకమై సాగులో ఉన్న పంటల వివరాలు వాటిపై తుఫాను వర్షాల ప్రభావం వంటి అంశాలపై అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో కూటమి

ప్రభుత్వం ఏర్పాటయ్యాక వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని ఈ సందర్భంగా భూపేష్ గుర్తు చేశారు. వ్యవసాయం లాభసాటి కావాలి.. రైతన్న ఇంటసిరులు పండాలనే లక్ష్యంతోవ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత నివ్వడం జరుగుతోందని తెలియజేశారు. గత వైకాపా పాలనలో రైతులు అనేక కష్టనష్టాలకు గురయ్యారని భూపేష్ ఆవేదన వ్యక్తం చేశారు. అరకొర పండినపంటలకు గిట్టుబాటు ధర లభించక

కర్షకులు ఆర్థిక నష్టాలు ఎదుర్కొన్నారని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని ఆయన గుర్తు చేశారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి కర్షకులు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూటమి మండల పర్యవేక్షకులు తప్పెట్ల మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.నాగరాజు, టిడిపి మండల బాధ్యులు ఎం మోహన్ రెడ్డి, ఎంపీడీవో వెంకటరమణయ్య, వ్యవసాయ అధికారులు, సహాయకులు సచివాలయ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు

విశాలాంధ్ర-సుండుపల్లి: మండల కేంద్రంలో ట్రిపుల్ ఎస్ టైల్స్ షాప్‌లో అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ మస్తాన్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సమాజ సేవకుడు సయ్యద్ అహ్మద్, అలీ, ఆరిఫ్, అబ్దుల్లా, ఉమర్, నగేష్, భాస్కర, సంజీవ రెడ్డి, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే ఆకేపాటి, ఎంపీపీ

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ అరవపల్లిలోని ఎన్టీఆర్ నగర్‌లో నూతనంగా మాకం వెంకటకుమార్ నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమంలో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డిలు పాల్గొని ఆ కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీస్సులు అందించడం జరిగింది. ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, గొబ్బిళ్ళ త్రినాథ్, గుణ యా దవ్, అక్కిరెడ్డి మోహన్ రెడ్డి, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇబ్బు, ముమ్మడిశెట్టి సుధాకర్, మధు రాజు, పుత్తా శంకర్, పాటూరు చంద్ర, టైలర్ రఫీ, అరవింద్, సుబ్రహ్మణ్యం రెడ్డి, దుర్గయ్య పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యాశాల తనిఖీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ సమీపంలో ఉన్న ఆయుర్వేద వైద్యశాలను ఆయుర్వేద వైద్యశాల రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వైద్యశాలకు వచ్చిన రోగుల రికార్డులను పరిశీలన చేసి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రతినిత్యం బ్రహ్మంగారిమఠానికి భక్తులు అధికంగా వస్తుంటారని అధికారి అందుబాటులో ఉండి వైద్యశాలను అందించాలని ప్రభుత్వం ఆయుర్వేద ప్రత్యేకంగా చొరవ చూపిస్తున్నారని వారు పేర్కొన్నారు. గతంలో ఆయుర్వేద వైద్యశాలకు అధికంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చేవారని ఆయుర్వేద మందులకు పక్క జిల్లాల నుండి వచ్చి తీసుకెళ్లే వారన్నారు. అనేకమార్లు పత్రికలలో కూడా వైద్యశాల గొప్పలను పత్రికలలో కథనాలు వచ్చేవని అదే పరిస్థితి మళ్ళీ తెచ్చే విధంగా వైద్యశాలల్లో అధికారులు పనిచేసే విధంగా చూడాలన్నారు. బ్రహ్మంగారి పుణ్యక్షేత్రంలో ఆయుర్వేద వైద్యశాలను రూపురేఖలు మార్చేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నూతన భవనానికి ప్రయత్నిస్తామని ఆయుర్వేద వైద్యశాల ఆవరణలో స్థలాన్ని కూడా పరిశీలనను చేయడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకొని ఆయనకు ఆలయ యాజమాన్యం ప్రత్యేక పూజలు చేపట్టి పూలమాలలు శాలువలవతో సత్కరించారు.

సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: మండల పరిధిలోని కస్తూరాజుగారిపల్లి, సచివాలయంలో సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం స్థానిక సచివాలయం ఎదుట గ్రామ ప్రజలతో నిరసన తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి దూరంగా ఉండటంతో గ్రామ ప్రజలు వారి అవసరాల కోసం సచివాలయం వద్దకు వచ్చినప్పటికీ సచివాలయ సిబ్బంది సమయానికి రాకపోవడం, ఒకవేళ వచ్చినా కంప్యూటర్ ప్రింటర్ నెట్వర్క్ పనిచేయలేదనే వివిధ రకాల కారణాలతో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకో

వాలని, అలాగే డిజిటల్ అసిస్టెంట్ ప్రభుత్వ రుసుము 50 నుండి 60 రూపాయలు ఉంటే అతను మాత్రం ఒక్కొక్క దరఖాస్తుదారుని, దగ్గర నుండి 3.00 నుండి రూ.500 వసూలు చేస్తున్నాడని ఈ వ్యవహారంపై అధికారులు విచారణ జరిపి చర్య తీసుకుని సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించి ప్రజలకు సేవలు అందించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ గ్రామ నాయకులు వెంకటరమణ, శివ శంకర్, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పని చేసే వారికి పార్టీలో అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: కష్టపడి పనిచేసే వారికి తెలుగుదేశం పార్టీ అధిక ప్రాధాన్యత ఇస్తుందని లక్కిరెడ్డిపల్లె టీడీపీ మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ తెలియజేశారు. నూతనంగా ఏర్పడిన మండల కమిటీ సభ్యులకు, నూతనంగా ఏర్పడిన క్లస్టర్, కో కన్వీనర్లు, యూనిట్, బూత్ ఇంచార్జ్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించేందుకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆయన సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఎల్లవేళలా అందుబాటులు ఉంటారని అందరూ కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించి ప్రజా సమస్య

లు తెలుసుకుని వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు గురుస్వామి వెంకటేష్, దళిత సంఘం నాయకులు ఓబులేసు, తెలుగు యువత అధ్యక్షుడు పక్కీరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు హేమంత్, రమణ, రెడ్డి శేఖర్, అహ్మద్, బోనాల ధన, కిరణ్, సునీల్‌యాదవ్, రిజ్వాన్, దిన్నెపాడు ఓబులేసు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత..

- మండల ఇంచార్జ్ యనమల మదన్మోహన్..

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: రైతు సంక్షేమ ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని లక్కిరెడ్డిపల్లి మండల ఇన్చార్జ్ యనుముల మదన్ మోహన్ తెలిపారు. గురువారం మద్దిరేవుల గ్రామం బూడదగుంటపల్లెలో రైతన్న- మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి రైతును వ్యక్తిగతంగా కలుసుకొని వారి సమస్యలను అభిప్రాయాలను తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులుకు అందిస్తున్న సబ్సిడీ, వ్యవసాయ పథకాలను రైతులకు వివరించి సూపర్ సిక్స్ హామీల్లో ఇచ్చిన ప్రతి పథకం రైతులకు అందజేస్తున్నామని అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రెండు విడతల్లో ప్రతి ఒక్క రైతుకి 14,000 ఇచ్చామని ప్రతి హామీని నెరవేర్చారని ఆ ఘనత మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబుకి, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. మంత్రివర్యులు మండిపల్లి

రాంప్రసాద్ రెడ్డి వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో భాగంగా వెలుఘల్లు ప్రాజెక్టు నుండి ప్రతి ఒక్క చెరువు నీటితో పుష్కలంగా నింపుతామని తెలిపారని ఇప్పుడు మండలంలో ప్రతి ఒక్క గ్రామానికి నీటిని సరఫరా చేసి రైతులు మొహాలలో ఆనందం చూశారని తెలిపారు. కార్యక్రమంలో ఏవో రాజకుమారి, హెచ్ఓ సింధూరి, వ్యవసాయ అధికారులు, సచివాలయ సిబ్బంది రైతులు, మద్దిరేవుల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం లేక ప్రజల అవస్థలు

విశాలాంధ్ర-మైలవరం: మండలంలో ఆధార్ కేంద్రం లేకపోవడంతో మండలంలోని 19గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల గృహ నిర్మాణ శాఖ చేపట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వేలో గృహాలు లేని వారికి గృహాలు నిర్మించుకోవాలంటే భార్య, భర్తల ఆధార్ నంబర్ తప్పనిసరిగా నమోదు చేయాలి. ఆధార్ నెంబర్ ఖచ్చితంగా అప్డేట్ అయి ఉండాలి. చాలామంది ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోకపోవడంతో సర్వేలో ఆధార్ అప్డేట్ అని చూపిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 30తో గడువు ముగియడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆధార్ సేవలకు సంబంధించి జమ్మలమడుగు పట్టణానికి వెళ్లాల్సి వస్తుందని అక్కడ కూడా 10 నుంచి 15 రోజుల సమయం పడుతుందని ఖర్చుతో పాటు సమయాన్ని కూడా వెచ్చించాల్సి వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మండల అభివృద్ధి అధికారి సోమశేఖర్ రెడ్డిని విశాలాంధ్ర ప్రతినిధి వివరణ కోరగా ప్రస్తుతం పాఠశాలలోని విద్యార్థులకు ఆధార్‌సేవలు కొనసాగిస్తున్నామని ఇవి పూర్తి అయిన వెంటనే మండలంలోని దొమ్మర నంద్యాల గ్రామంలో ఆధార్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే మండలంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన ప్రముఖులు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండల కేంద్రం రైల్వేస్టేషన్ రోడ్డులో స్టేట్ బ్యాంక్ పక్కన ఉన్న హోటల్ రాజు విలాస్ అధినేత గుంటుమడుగు వెంకటరామరాజు సతీమణి కీర్తిశేషులు అమ్మణ్ణి ప్రథమ కుమారుడు సుజిత్‌కుమార్ రాజు వివాహం, ప్రీతి వధువుతో రాజ్ కన్వెన్షన్ కళ్యాణ మండపంలో గురువారం వైభవంగా జరిగింది. పాత్రికేయులు వంకర సుబ్రమణ్యం, బందువులు, అబిమానులు, శ్రేయోభిలాషులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున హజరై బహు

మతులు అందజేసి నూతన దంపతులపై అక్షింతలు వేసి జీవిత కాలం సంతోషంగా పండంటి కాపురాన్ని కొనసాగించాలని హృదయ పూర్వకంగా ఆశీర్వదించారు. హెటల్ రాజు విలాస్ స్టాఫ్ శివరామరాజు, జనార్దన్ రాజు, శరణ్ రాజు తదితరులు పాల్గొని విలువైన సేవలు అందించారు.

పిజిఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించండి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: పిజిఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని మండల టీడీపీ అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ మండల తహసిల్దార్ యన్.క్రాంతి కుమార్‌ను కోరారు. గత ప్రభుత్వంలో జరిగిన భూ అవకతవకలను రెవెన్యూ రికార్డులను పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని ప్రజలు భూ సమస్య పరిష్కరించేందుకు ఎంతో ఆశగా రెవెన్యూ కార్యాలయాలకు వస్తారని కావున వీలైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించి అర్హులైన రైతులకు న్యాయం చేయాలని తెలియజేశారు. గత ప్రభుత్వంలో భూ ఆక్రమణలు చాలా జరిగాయని భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగేలా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆయన సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నారని కావున రైతులకు శాశ్వతంగా భూ సమస్యలు లేకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగేలా వ్యవహరించి వీలైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అధికారులకు తెలియజేశారు. ఆర్.ఐ.రాజష్ విఆర్వోలు, విలేజ్ సర్వేర్లతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కావలి ఆంజనేయులు, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, మల్లి, శంకర, రాజంపేట పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు రమ్య రాయల్, శివ మోహన్ నాయుడు, రజాక్, వెంకటరమణ, వరప్రసాద్, ఆర్కే హేమంత్, వెంకీ, బోనాల ధన, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

కోనమ్మ చెరువు కాలువకు మరమ్మతులు

విశాలాంధ్ర-పుల్లంపేట: మండల పరిధిలోని కొత్తపేట గ్రామపంచాయతీకి చెందిన కోనమ్మ చెరువుకు నీరు సరిగా రాక ఇబ్బందులు పడుతున్న తరుణంలో గ్రామ స్తులు రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా అందుకు ఆయన చొరవ తీసుకొని వెంటనే పనులు ప్రారంభిం చాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఆదివారం రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయివికాౖరెడ్డిచే భూమిపూజ చేశారు. కొత్తపేట గ్రామపంచాయతీ ప్రజలందరూ హర్షాన్ని వ్యక్తం చేస్తూ రూపానంద రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. 40 ఏళ్లుగా కోనమ్మ చెరువు కాలువ మరమ్మతు పనుల కోసం ఎదురు చూస్తున్నామని ఇన్నాళ్లకు తమ కల నెరవేరిందన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కాపెర్ల చంద్ర శేఖర్నాయుడు, సుధాకర్ నాయుడు, ఈశ్వరనాయుడు, చిన్నం శివయ్య, "రామచంద్రయ్యనాయుడు, కృష్ణమనాయుడు, లింగుట్ల వెంకటరమణ నాయుడు, కేశినేని నారాయణ నాయుడు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీపై అవగాహన

విశాలాంధ్ర-కలకడ: సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్‌పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపిడిఒ భానుప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే ట్రాక్టర్లు, ట్రాక్టర్ పరికరాలు, వ్యవసాయ పనిముట్లు ఎరువులు తదితర వస్తువులపై జిఎస్టిని 18 శాతం నుంచి 5శాతం తగ్గించినట్లు తెలిపారు. రైతులు కొన్న వస్తువులపై జిఎస్టి రేట్లు తగ్గిస్తు న్నారా లేదా అని తెలుసుకోవాలన్నారు. నూతన జిఎస్ట ప్రకారం రూ.21 వేల నుంచి రూ.85 వేల వరకు ట్రాక్టర్‌పై తగ్గుదల ఉంటుందని చెప్పారు. రైతులు ఉపయోగించే డ్రోన్లపై రూ.61, 250లు తగ్గుదల ఉంటుందని, రోటవేటర్ పరికరాలపై రూ.5 వేల నుంచి రూ.12,500 వరకు తగ్గుదల ఉంటుందని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎఒ శ్రీనివాస్, పశు వైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులు రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ దృష్టికి ఉపాధ్యాయుల సమస్యలు

విశాలాంధ్ర-పుల్లంపేట: ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు కూడా టెట్ పరీక్ష ఉత్తీర్ణుల వ్వాల్సిందేనని సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేసేలా కృషి చేయాలని పశ్చిమ రాయలసీమ పట్టభద్ర ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని కోరినట్లు మండల ఎస్టీయు అధ్యక్షుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్ తెలిపారు. దీనిపై ఆయన స్పందిస్తూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు మేలు కలిగేలా ముందుకు వెళుతుందని తెలిపారని చెప్పారు. ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలు కూడా త్వరలో అందుతాయని ఎమ్మెల్సీ చెప్పారని సర్తాజ్ తెలిపారు.

మహిళల భద్రతపై అవగాహన

విశాలాంధ్ర-మైదుకూరు: కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మైదుకూరు డీఎస్పీ జి.రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూరు పట్టణం లోని ఎంపీడీవో ఆఫీస్ నందు గల వెలుగు కార్యాలయం నందు మైదుకూరు మండల మహిళా సమైక్య సంఘాల లీడర్స్ తో అర్బన్ సిఐ కె.రమణా రెడ్డి మాట్లాడుతూ మహిళల భద్రత కోసం ప్రభుత్వం మరియు పోలీసులు చేయబడుతున్న కార్యక్రమాలు మరియు హెల్ప్ లైన్ నంబర్లపై అవగాహన కల్పించడం అయినది.

వి కొత్తపల్లిలో 'రైతన్న మీకోసం'

విశాలాంధ్ర-వేముల: వేముల మండల పరిధి లోని వి కొత్తపల్లి గ్రామ పంచాయతీలో ఆకస్మికం గా జిల్లా వ్యవ సాయ అధికారి చంద్ర నాయక్ పర్యటించి రైతులతో చర్చించారు. రైతన్న సేవలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతుల ఉద్దేశించి రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజు చేసేందుకు ఐదు కార్యాచరణ కార్యక్రమాలు ప్రారంభిస్తున్నాము అందులో ప్రధానంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వం నుంచి మద్దతు పాడి రైతుల అండ పెట్టుబడులు పరిశ్రమంలో సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా అను ఈ అంశాలపై రైతులకు వివరణ ఇవ్వడం జరిగింది రైతులు సాంకేతికను ఉపయోగించుకుని పంటల సాగు చేపట్టాలి అని తెలియజేశారు ఈర్యక్రమంలో వ్యవసాయ అధికారి జిపి ఓబులేసు, విస్తరణ అధికారి సురేష్, బీహెచ్ ఇంతియాజ్, రైతులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పన్నుల వసూలులో పెద్దలకు ఒక న్యాయం, పేదలకు ఒక న్యాయమా?

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్: కడప జిల్లాలోని కడప, ప్రొద్దుటూరు జమ్మలమడుగు పులివెందుల ఎర్రగుంట్ల మైదుకూరు కమలాపురం బద్వేలు మున్సిపాలిటీలలో పన్నుల బకాయిలు వందల కోట్లకు చేరుకున్నాయని, వసూలు చేయడంలో మున్సిపల్ అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని అదే సామాన్య పేద మధ్యతరగతి కుటుంబాలు 2వేలు పన్ను చెల్లించడానికి వారం ఆలస్యమైనా మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది ఇంటి వద్ద కొచ్చి ఫైనాన్స్ కంపెనీల కంటే అధ్వానంగా యజమానికి నోటీసు ఇచ్చినట్లు ఫోటో తీసి నానా రభస చేస్తూ సంపన్న వర్గాలకు ఒక న్యాయం, సామాన్యులకు మరో విధమైన న్యాయం అన్న రీతిలో వ్యవహరించరాన్ని వ్యతిరేకిస్తున్నామని గురువారం స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర 50 వేల నుండి 85 లక్షల వరకు బకాయిల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్క చట్టం ద్వారా జిల్లాలోని మున్సిపాలిటీలలో 50 వేల నుండి పైబడి పన్ను బకాయిలు ఇవ్వాలంటూ చేసిన దరఖాస్తుకు ఏ ఒక్క మున్సిపాలిటీ స్పందించలేదని, తిరిగి అప్పీల్ చేయడంతో ఇచ్చిన ప్రాథమిక సమాచారం ప్రకారం కడపలో 684 మంది, బద్వేల్ 148, పులివెందుల 106, జమ్మలమడుగు 71, ప్రొద్దుటూరు వందల 568, కమలాపురం 8, ఎర్రగుంట్ల 13, మైదుకూరు 53 మంది 50,000 పైబడి 85 లక్షల వరకు పన్ను బకాయిలు ఉన్నవారి అసెస్మెంట్ నెంబర్లు, బకాయిల వివరాలు ఇచ్చారన్నారు. ఇందులో రాజకీయ నాయకులు ముఖ్యంగా అధికార ప్రతిపక్ష నాయకులు వారి సంస్థలు వ్యాపార వాణిజ్య సంస్థలు విద్యాసంస్థలు వైద్య సంస్థలు పారిశ్రామిక సంస్థలు ప్రభుత్వ రంగ సంస్థలు లక్షలలో బకాయిలు ఉన్నాయని బకాయిలు కూడా ఒక సంవత్సరము రెండు సంవత్సరాలు చెల్లించని వారు కాదని, 2015 నుండి 2025 వరకు 10 సంవత్సరాల పాటు చెల్లించని వారిని మొండి బకాయిలు అనుకోవాలా లేక ఎగవేత దారుల జాబితాలో ఉన్నారో అధికారులే చెప్పాలన్నారు. కడపలో శేషయ్యగారి పల్లె వద్ద మౌలానా మైనారిటీ ఎడ్యుకేషనల్ సొసైటీ 72,35,540, మదీనా ఇంజనీరింగ్ కాలేజీ 85, 95,096, ఊటుకూరు వద్ద బి రాజేశ్వర్ రెడ్డి 3992652, మోచంపేటలో శ్రీ రామకృష్ణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 5440998, చెముమియా పేటలో పి గంగిరెడ్డి 47,01278 లక్షలు, పులివెందులలో గోవిందరాజ టెక్స్టైల్స్ 69 లక్షలు, జేఎన్టీయూ 60 లక్షలు, జమ్మలమడుగులో ఏరియా ఆసుపత్రి 28 లక్షలు, ఆర్ డి ఓ ఆఫీస్ 10 లక్షలు, ప్రొద్దుటూరు విజయలక్ష్మి అండ్ సత్యనారాయణ మైదుకూరు రోడ్డు 7567086 వి సుబ్బారెడ్డి 17 లక్షలు, ముల్లా చిన్న అలీ బేగం 14 లక్షలు, కమలాపురం మైదుకూరు ఎర్రగుంట్ల బద్వేలు లో వందల సంఖ్యలో రెండంకెల లకారాలలో బకాయిలు ఉన్నాయని దాదాపు జిల్లావ్యాప్తంగా వందల కోట్లు బకాయిలు ఉన్నట్లు వారు వెల్లడించారు. వీళ్ల నుండి వసూలు చేయడానికి ఏ శక్తులు అడ్డం వస్తున్నాయి ఏ చట్టం వీరిని అడ్డుకుంటుంది సామాన్యులకు వర్తించిన చట్టాలు వీరికి చుట్టాలుగా మారిపోతున్నాయా అని వారు నిలదీశారు. స్థానిక సంస్థల ఏర్పాటు ఉద్దేశం స్వయం పరిపాలన దిశగా అడుగులు వేసేందుకు స్థానిక ప్రజలు స్థానిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ఉద్దేశించిన మున్సిపాలిటీలు ప్రజల నుండి వసూలు చేసే పన్నులను తిరిగి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు రోడ్లు కాలువలు వీధిలైట్లు తాగునీటి వసతికి ఖర్చు చేసేందుకు పాలకవర్గానికి ప్రజలకు జవాబు దారితనంతో పనిచేయాల్సిన అధికార యంత్రాంగం ఏమి చేస్తున్నారని వారు ప్రశ్నించారు. సంపన్న వర్గాల నుండి రావలసిన లక్షల పన్నుల బకాయిలు వసూలు చేయడానికి చేతగాని ప్రభుత్వ యంత్రాంగం సామాన్యులపై ప్రతాపం చూపి వసూలు చేయడానికి ఏమి హక్కు ఉన్నదని వారు నిలదీశారు. లక్షల బకాయిలను వసూలు చేయకుండా సామాన్య పేద మధ్యతరగతి వర్గాలపై ఒత్తిడి చేసి వసూలు చేయాలని చూస్తే తిరుగుబాటు తప్పదని వారు హెచ్చరించారు. పన్నుల బకాయిలపై ప్రజాక్షేత్రంలో పాలకవర్గం ప్రభుత్వ యంత్రాంగం యొక్క వైఖరిని ఎండగట్టేందుకు వీధి పోరాటాలు చేస్తామని మరోవైపు మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా మురికివాడల అభివృద్ధికి ప్రజల యొక్క జీవన ప్రమాణాలను పెంచేందుకు ఉపాధి శిక్షణా నైపుణ్యం వంటి వాటిపై దృష్టి సారించకుండా అభివృద్ధి నిరోధక శక్తులుగా మారిన మున్సిపాలిటీలపై న్యాయపోరాటానికి సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి రామయ్య ఎల్ నాగ సుబ్బారెడ్డి, ఎన్ వెంకట్ శివ, జి వేణుగోపాల్ , సి సుబ్రమణ్యం, జి మద్దిలేటి, బాల ఓబయ్య, శంకర్ నాయక్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కడప జిల్లా జనవిజ్ఞాన వేదికకు నూతన అధ్యక్ష, కార్యదర్శుల ఎంపిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలోని యస్.టి.యు.భవన్‌లో జరిగిన జన విజ్ఞాన వేదిక, కడప జిల్లా శాఖ సర్వ సభ్య సమావేశంలో జె.వి.వి.కడప జిల్లా శాఖకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందనీ. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.విశ్వనాథ తెలియ జేశారు. జె.వి.వి.కడప జిల్లా శాఖ అధ్యక్షులుగా పల్లవోలు రమణ, ప్రధానకార్య దర్శిగా గొత్తల వెంకట రమణ, గౌరవాధ్యక్షులుగా డా.ఎస్.ఏ.ఎస్. ఫరూక్, డా:జి. రాంగోపాల్,డా: అవ్వారు అర్జున్, సి.వి.సుధాకర్, గౌరవ సలహాదారులుగా డా: బయారెడ్డికె.సురేష్ బాబు, బి.శేషారెడ్డి, బి.నాగార్జున రెడ్డి, ఎస్.ఎం.డి ఇలియాస్ భాష, ప్రొఫెసర్. ఎన్.వెంకటరామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా పి.సనావుల్లా, కె.భాస్కరయ్య, జి.రాజశేఖర్, కె.గౌరీశంకర్, పి.మల్లికార్జున, బి.రామలింగరాజు, రమణ, కోశాధి కారిగా బి.విశ్వనాథ, కార్యదర్శులుగా ఎస్.మహబూబ్ భాషా, బి.కిరణ్, వి.భాగ్యలక్ష్మి, బి.అరుణ్ కుమార్, బి.తేజ మరియు పలువురు కార్యవర్గ సభ్యులుగా బి.అజయ్ కుమార్, ఎన్.రాజేష్, డి.అకిరా నంద్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

అద్వైత గురుకులంలో అట్టహాసంగా ప్రీమియర్ లీగ్ క్రీడలు

విశాలాంధ్ర-గాలివీడు: అద్వైత గురుకులం పాఠశాలలో ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ డాక్టర్ బి. ఇంద్రసేన ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలు కూడా సమాన ప్రాధాన్యం సంతరించుకున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొని శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా, జాతీయ స్థాయిల్లో అవకాశం ఉండటంతో పాటు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ప్రయోజనాలు కూడా లభిస్తాయని గుర్తుచేశారు. అనంతరం 100 మీటర్ల పరుగు పందెం, రిలే రేసులు, లాంగ్ జంప్, షాట్‌పుట్, కబడ్డీ, కోకో, క్రికెట్ వంటి పలు విభాగాల్లో విద్యార్థులు పోటీపడనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్ కుమార్, డా.విజయ్ కుమార్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయలసీమ, నెల్లూరు జిల్లాల సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప రూరల్: నవంబర్ 30న రాయలసీమ నెల్లూరు జిల్లాల ప్రాంతీయ సదస్సును కడప నగరం బీసీ భవన్‌లో జరుగు సదస్సును జయప్రదం చేయాలని, ఏఐటీయూసీ కడప జిల్లా అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్, జిల్లా డిప్యూటీ సెక్రటరీ కేసి. బాదుల్లా ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా గౌరవ అధ్యక్షులు ఉద్దె. మద్దిలేటి, జిల్లా ప్రధాన కార్యదర్శి కే.లింగన్న, భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో కడప నగరంలోని జిల్లా పరిషత్ దగ్గర వున్న భవన నిర్మాణ కార్మికుల అడ్డా దగ్గర కరపత్రాలను పంచుతూ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్, జిల్లా డిప్యూటీ సెక్రటరీ కెసి.బాదుల్లా, ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా గౌరవ అధ్యక్షులు ఉద్దె. మద్దిలేటి, జిల్లా ప్రధాన కార్యదర్శి కే.లింగన్న, మాట్లాడుతూ భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్దరించి కార్మికులకు న్యాయం చేస్తామని ఎన్నికల హామీలలో భాగంగా కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది దీనితో 50 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఎంతో ఆశగా కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేసి గెలిపించుకోవడం జరిగిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలలు గడుస్తున్న సంక్షేమ బోర్డు చైర్మన్‌ను మాత్రమే నియమించింది అన్నారు కానీ పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ ను పరిష్కారం చేయలేదని వారు మండిపడ్డారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏపీ భవన మరియు ఇతర నిర్మాణ రంగా సంక్షేమ బోర్డులో సభ్యులుగా ఉన్న కార్మికులు తమకు హక్కుగా రావాల్సిన సంక్షేమ పథకాల కోసం పెట్టుకున్నా దాదాపు 50 వేల పైగా లైన్స్‌ను పెండింగ్లో ఉన్నాయన్నారు. 2019 సంవత్సరంలో జగన్ ప్రభుత్వం హయాంలో సంక్షేమ బోర్డు నిర్వీరం చేస్తూ జీవో నెంబర్ 12 14 ను జారీ చేయడం వలన కార్మికుల క్లెయిమ్స్‌లు పెండింగ్లో ఉండిపోయాయి అన్నారు. వెంటనే కూడా ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు పునః ప్రారంభించడం కోసం నవంబర్ 30న కడపలో జరిగే రాయలసీమ నెల్లూరు జిల్లాల ప్రాంతీయ సదస్సును భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప నగర నాయకులు శ్రీను, కన్న, శంకర్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



విశాలాంధ్ర-రామసముద్రం: మండలంలోని మినికి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ చౌడేశ్వరి దేవి త్రిమూర్తుల విగ్రహ ప్రతిష్ట గురువారం అత్యంత వైభవంగా జరిగింది మినికి గ్రామానికి చెందిన రెడ్డి వారి కుటుంబం ఆలయం నిర్మించి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు రెండు రోజుల నుండి హెూమాలు యాగాలు చేసి ప్రతిష్ట చేశారు భక్తులకు ఉచిత అన్న దాన ము ఏర్పాటు చేశారు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనిమొక్కులు తీర్చుకున్నారు ఈ విగ్రహ ప్రతిష్టలో రెడ్డప్ప రెడ్డి లోకనాథ రెడ్డి శంకర్ రెడ్డి వెంకటరమణారెడ్డి ఆనంద్ రెడ్డి కిషోర్ రెడ్డి దిలీప్ రెడ్డి యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారుకూరపర్తి గ్రామస్తులు చేసిన

విశేష కృషి అభినందనీయం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: చరిత్ర ఆధారాలు కాలగర్భంలో కలిసిపోకుండా భవిష్యత్తు తరాలకు చరిత్ర ఆనావళ్లను అందచేందుకు కూరపర్తి గ్రామస్థులు చేసిన విశేష కృషి అభినందనీయమని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కూరపర్తి కోటను -మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డితో కలిసి ఎంపీ సందర్శించారు ఈ సందర్భంగా సర్పంచి చిట్టెమ్మ ఆధ్వర్యంలో వైకాపా శ్రేణులు ఎంపీకి ఘన స్వాగతం పలికారు. కోటను సందర్శించిన ఎంపీ కోటను మరింత అభివృద్ధి చేసేందుకు ఎంపీకోటా నుంచి రూ.5 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేయగా, ఈ నిధులతో కోటకు మరింత మెరుగులు తీర్చిదిద్ది చరిత్ర ఆధారాలను భవిష్యత్తు తరాలకు అందించాలని ఎంపీ సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సాయిక్రిష్ణారెడ్డి, శివారెడ్డి, నీళ్ల బాస్కర్, చికెన్ మస్తాన్, చలపతి, షాహెద్, సైఫుల్లా రవి పాల్గొన్నారు.

వేములను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలి: ఎంపీపీ

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ఎంపీపీ చల్లా గంగాదేవి కోరారు. వేముల మండల పరిషత్ సభా భవనంలో గురువారం ఆమె అధ్యక్షతన ఇన్చార్జి ఎంపీడీవో రంగయ్య ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ గామీణ ప్రాంతాలల్లో పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని, గ్రామాలలో ఎక్కడ నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. చిన్న చిన్న పెండింగ్ పనులు ఉంటే సర్పంచ్ నిధులు నుంచి పూర్తి చేయాలని లింక్ రోడ్లకు ఇరువైపుల కంపచెట్లను తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బయపురెడ్డి, వైస్ ఎంపీపీలు లీలావతి,నరసింహ రెడ్డి,ఎంపీటీసీలు మరకా మల్ రెడ్డి, బాబ్జాన్,ల క్ష్మి దేవి, కో ఆప్షన్ సభ్యులు మండి మాఫీరా,డాక్టర్ శరణ్య ,ఏపియం ఆంజనేయులు,సర్పంచ్లు నాగేళ్ళ పార్వతమ్మ, చెన్నారెడ్డి,నాగప్ప, నిర్మల,అర్జున, అదికారులు ఉమామహేశ్వరి, ఏ ఈ అబ్దుల్లా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమేష్ రెడ్డి, ఎంఈవో రఫిక్,అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన ఆగామోహద్దీన్

విశాలాంధ్ర-గుర్రంకొండ : రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట్ మిథున్ రెడ్డిని రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట్ మిథున్ రెడ్డి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆగాముద్దీన్ గురువారం తిరుపతి ఎంపీ నివాసంలో మర్యాదపూర్వ కలిశారు. ఈ సందర్భంగా న్యూయార్క్ నగరంలో అంతర్జాతీయ వేదికపై భారత దేశ ఖ్యాతిని గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిలబెట్టడాన ఎంపీ మిథున్ రెడ్డిని ప్రశంసించారు. అదేవిధంగా అన్నమయ్య జిల్లాలో రాయచోటి పీలేరు మార్గంలో గండ బోయినపల్లి వద్ద గల టోల్ ప్లాజా వద్ద అధిక టోల్ ఫీజులను వసూలు చేస్తున్నారని ప్రభుత్వం జీవో ప్రకారం 20 కిలోమీటర్ల పరిధిలో ఉన్న స్థానికులకు ఆధార్ చూపిస్తే టోల్ ఫీజు రద్దు చేయాల్సి ఉండగా జీవోలను పక్కదారి పట్టించి ప్రజల వద్ద నుంచి అధికమవుతాదిలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఈ విషయాన్ని పార్లమెంట్లో లేవనెత్తాలని తెలియజేశారు.

జార్కండ్ యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లె మండలంలో జార?ండ్ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన గురువారం వెలుగు చూసింది. తాలూకా సిఐ కళా వెంకటరమణ కథనం మేరకు.. జార?ండ్ రాష్ట్రం, హుస్సేన్ బాద్ జిల్లా, జామియా గ్రామానికి చెందిన రాంప్రీత్ వార్ కుమారుడు మోతిరావ్ వార్ (23) రాజంపేటకు చెందిన సెంట్రింగ్ మేస్త్రి శ్రీనివాసులు దగ్గర పని చేస్తున్నాడు. ఈ క్రమంలో మోతిరావ్ వార్ పోతుబోలు వద్ద ఓ ఇంటిపని చేస్తూ అక్కడ బస చేస్తున్నాడు. అయితే ఆ యువకుడికి ఏమి కష్టం వచ్చిందో ఏమో, అసలు ఏమి జరిగిందో తెలియదు కానీ పోతబోలు గ్రామం, కురవపల్లి సమీపంలో ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి మదనపల్లె తాలూకా పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఎన్జీఓఅధ్యక్షులుగా రాజేష్



విశాలాంధ్ర-వాల్మీకిపురం: వాల్మీకిపురం తాలూకా యూనిట్ ఎన్.జి.ఓల సంఘం నూతన అధ్యక్షులు గా వి. రాజేష్ ఎన్నికయ్యారు. జిల్లా, రాష్ట్ర సంఘ నాయకుల సమక్షంలో ఎన్నిక జరిగింది. నూతన అధ్యక్షులు గా వి. రాజేష్, సహాధ్యక్షులుగా నాగరాజు, ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ రఫి, రెడ్డి ప్రసాద్, సలీమ్, ధనలక్ష్మి, కార్యదర్శిగా గంగాధర, సంయుక్త కార్యదర్సులుగా ప్రమీలాదేవి, మహేష్, కళా మజాద్, వరలక్ష్మి, కోశాధికారిగా ఎస్. ఎన్. కిషన్, తదితర సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర సంఘ నాయకుల సమక్షంలో నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ యాదవ్, అన్నమయ్య జిల్లా చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, కడప జిల్లా కన్వీనర్ శ్రీనివాసన్, తదితర నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-రామసముద్రం ప్రజా సమస్యలపై అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని ఇన్చార్జి ఎంపిపి వెంకటరమణారెడ్డి తెలిపారు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వెంకటరమణారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది ఎంపీపీ కుసుమకుమారి అనారోగ్యంతో మృతిచెందగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు స్వర్గీయ ఎంపీపీ డాక్టర్ బి.ఎం కుసుమకుమారి ప్రజల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు ఆమె ప్రజల మధ్య లేకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు అనంతరం ఇన్చార్జ్ ఎంపిపి వెంకటరమణారెడ్డి అధికారులను అడిగి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని సూచించారు ఎంఈఓ హేమలత మూగ ఎర్రపల్లె ఎర్రప్ప సెట్టిపల్లి కమ్మవారి పల్లి ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిథిలావస్థకి చేరుకున్నాయని వర్షాకాలంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు ఉన్నాయనిసభ దృష్టికి తీసుకువచ్చారు ఎంపీ నిధుల నుండి పాఠశాల నూతన భవనాలకు నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని వెంకటరమణారెడ్డి తెలిపారు కార్యక్రమంలో ఎంపీడీవో లతీఫ్ ఖాన్ డిప్యూటీ ఎంపీడీవో గఫూర్ ఏఈలు మస్తాన్ రాజేశ్వరి ఏవో జాఫర్ వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

జాక్ పాట్ లేకుండా ఆక్షన్ నిర్వహణ

విశాలాంధ్ర- మదనపల్లె: మదనపల్లి నీరుగటు వారిపల్లి టమాట మార్కెట్ యార్డులో జాక్ పాట్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని మూడు రోజుల క్రితం మదనపల్లి ఎఎంసి పాలక మండలి తీసుకున్న నిర్ణయాన్ని మండి యజమానులు జాక్ పాట్ లేకుండా ఆక్షన్ నిర్వహించడం జరిగిందని మదనపల్లి ఎఎంసి చైర్మన్ జంగాల శివరామ్ రాయల్ మండి యజమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్లు గడ్డం లక్ష్మీపతి, సుబ్రహ్మణ్యం రెడ్డి, రోణూరు బాబు,బర్నేపల్లి రవి, ఎఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్యా యత్నం

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లె లో ఓ యువతీ కుటుంబ కలహాల కారణంగా ఉరి వేసుకొని ఆత్మహత్యకు యత్నించి ఆసుపత్రిలో చేరింది. గురువారం చోటు చేసుకున్న ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. స్థానిక చంద్రకాలనీలో నివాసముంటున్న షంషీర్ భార్య రుబియా కుటుంబ సమస్యలపై ఇంట్లో గొడవపడింది. దంపతులిద్దరూ మాటా, మాటా అనుకోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన రుబియా ఇంట్లో నే మోల్డింగ్ కమ్మీ కి ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు బాధితురాలిని వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రూయాకు రెఫర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ఆక్రమణ ఆపాలంటూ ఆందోళన

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు పట్టణం తిరుపతి మార్గంలోని విద్యుత్ శాఖ కార్యాలయానికి ఎదురుగా ఉన్న వీఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న నివాస ప్రాంతాలకు ఏర్పాటు చేసి ఉన్న 30 అడుగుల రోడ్డు దురాక్రమణను ఆపాలంటూ గురువారం ఉదయం ఆ ప్రాంతంలోని కాలనీ వాసులు, వీఎస్ఎన్ సిద్ధార్థ స్కూల్ యాజమాన్యం, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. రోడ్డు కారణంగా ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోందని, తద్వారా కాలనీ వాసులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పీలేరు గ్రామపంచాయతీ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు కలుగుచేసుకుని, రోడ్డును ఆక్రమణల బారి నుంచి కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు. అయితే ఈ విషయంపై ఇటీవల అన్నమయ్య జిల్లా కలెక్టర్ కు స్పందనలో అర్జీ ఇచ్చినా కూడా మాకు న్యాయం జరగలేదన్నారు.

నారా లోకేష్ ను కలిసిన నాయకులు

విశాలాంధ్ర-వాల్మీకిపురం: :రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని రాజంపేట టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ షబ్బీర్ పేర్కొన్నారు. వాల్మీకిపురంకు చెందిన మైనారిటీ నాయకులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిశారు. మదనపల్లె జిల్లా కోసం కృషి చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, పీలేరు రెవిన్యూ డివిజన్ ఏర్పాటుకు పనిచేసిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేక కృత్షతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ షఫీ, నాయకులు సిద్దిక్, బషీర్, షకీల్, జావీద్, షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల సామాజికాభివృద్దే వైసీపీ లక్ష్యం

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర- వాల్మీకిపురం : రాష్ట్రంలోని మైనారిటీల సామాజికాభివృద్దే వైసీపీ లక్ష్యమని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. వాల్మీకిపురం మైనారిటీ నాయకులు బుధవారం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో మైనారిటీలకు పెద్దపీట వేసి సముచిత గౌరవాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఉన్నతమైన ఉపముఖ్యమంత్రి, శాసనమండలి డిప్యూటీ చైర్ పర్సన్ పదవులతో పాటు నలుగురికి ఎమ్మెల్సీ పదవులు, 13 కార్పొరేషన్ల చైర్మన్ పదవులను అప్పటి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైనారిటీలకు ఇచ్చారని, అంతేకాకుండా రాష్ట్రస్థాయి కార్పొరేషన్ డైరెక్టర్లు, ప్రభుత్వ సలహాదారు పదవులు ఇచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, నాయకులు ఖాదర్ బాషా, సమీ, అమిన్ పీర్ పాల్గొన్నారు.

వృద్ధుల జ్ఞానసంపద యువతకు ఆదర్శం: డా: శ్రీగిరీష

విశాలాంధ్ర- పీలేరు: కుటుంభంలో,వృద్ధుల ప్రాధాన్యత దృశ్య , మీ ఆరోగ్యం జాగ్రత అని తలుపుల ప్రధాన వైద్యాధికారులు డా:శ్రీగిరీష మలి వయస్కులతో ముచ్చటించారు. గురువారం జాండ్ల గ్రామంలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ ఆరోగ్య సేవల కార్యక్రమ నిర్వహణలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన మధుమేహం, రక్తపోటు, మరియు మాతృ సేవలు, సాధారణ వ్యాధిగ్రస్తులకు వ్యాధినిర్ధారణ పరీక్షలు మరియు చికిత్సలు నెలకు సరిపడ మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ ఇఓ కొండయ్య,ఏయన్ యం కృష్ణమ్మ,సిహెచ్ఓ లావణ్య, డిఇఓ సుధ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మిట్స్ లో సమావేశం



విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్) యూనివర్సిటీ నందు స్థానిక అంగళ్ళు లో నిర్వహిస్తున్న హాస్టల్ యాజమాన్యాన్ని మరియు వార్డన్ లతో మిట్స్ యూనివర్సిటీ ప్రాంగణం లో సమావేశాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి మదనపల్లె రురల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ మధు రామ చంద్రుడు లు పాల్గొన్నారు. కార్యకమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్. రవి నాయక్ మాట్లాడుతూ హాస్టళ్లలో సురక్షితమైన మరియు క్రమ శిక్షణా వాతావరణాన్ని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. వార్డెన్లు అప్రమత్తంగా ఉండాలని మరియు విద్యార్థుల కోసం క్రమం తప్పకుండా భద్రతా ఆడిట్లు మరియు ఫిర్యాదుల పరిష్కార విధా నాలను అమలు చేయాలని ఆయన సూచించారు. సబ్ ఇన్స్పెక్టర్ మధు రామచంద్రుడు మాట్లాడుతూ విద్యార్థులకు సురక్షితమైన జీవన వాతావరణాలను నిర్మించడంలో విద్యా సంస్థలకు మద్దతు ఇవ్వడంలో స్థానిక పోలీసు శాఖ యొక్క నిబద్ధతను ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సిబ్బంది మారుతీ ప్రసాద్, రియాజ్ అలీ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లైఫ్ ఇన్ఫరెల్స్ పాలసీ ని అమలు చేయాలి

విశాలాంధ్ర- పీలేరు: -ఆదర్శ దివ్యంగుల సంక్షేమనికి పరిఘసం లైఫ్ ఇన్ఫరెల్స్ పాలసీ ని అమలు చేయాలని ఎల్ఐసి మేనేజర్కు ఆదర్శ వికలాంగుల సేవా సమితి అధ్యక్షులు పీవీ. చలపతి, ఉపాధ్యక్షులు వెంకటరమణ లు కోరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు సంఘ సభ్యులపంక్షేమం మరియు భద్రత కోసం అంకితభావం తో పనిచేస్తున్నామన్నారు.. భద్రత కోసం లైఫ్ ఇన్ఫరెల్స్ పాలసీ చేయాలని ఉద్దేశ్యంతో ప్రత్తిపాదన పెట్టమని తెలిపారు మేనేజర్ సానుకూలంగా స్పందించారాని వారు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

రిటైర్మెంట్ బెనిఫిట్స్‌పై జాప్యం తగదు: యస్‌టియు

విశాలాంధ్ర-బి.కోడూరు: పదవీ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షన్ సౌలభ్యాలు జాప్యం లేకుండా మంజూరు చేయాలని జిల్లా ఆర్థిక కార్యదర్శి సుబ్రహ్మణ్యం కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది ఎయిడెడ్ ఉపాధ్యాయులు రిటైర్ అయి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ, వారికి రావలసిన హాఫ్ పే లీవ్ ఎన్ క్యాష్ మెంట్ అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కావున ప్రభుత్వం ఎయిడెడ్ ఉపాధ్యాయుల హెడ్ ఆఫ్ అకౌంట్స్ నుకూడా పరిగణలోకి తీసుకొని త్వరితగతిన వారికి పెన్షన్ సౌలభ్యాలను అందించాలని, అదేవిధంగా గత సంవత్సరన్నర కాలం నుండి గ్రాట్యుటీ అమౌంటు విడుదల చేయకపోవడం వల్ల రిటైర్డ్ అయిన ఉద్యోగ ఉపాధ్యాయుల లక్షలాది రూపాయలు సరైన సమయంలో అందక ఇబ్బందులకు లోనవుతారు.కావున వారికి రావలసిన గ్రాడ్యుటీ బెనిఫిట్స్ కూడా త్వరితగతిన ప్రభుత్వం చెల్లించి ఆ కుటుంబాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: గతంలో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి ఐటీ కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రలో కలసి పనిచేసిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మెన్ దూండి రాకేష్ గురువారం ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారోత్సవానికి వచ్చిన శుభ సందర్భంగా జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ డిసిఎంఎస్ ఛైర్మెన్ యర్రగుండ్ల జయప్రకాష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ తో కలసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాది గ్రామీణ పరిశ్రమాభివృద్ధి చైర్మెన్ కె కోటేశ్వరచౌదరి దూండి రాకేష్‌కు శాలువా కప్పి పూలమాలవేసి స్వాగతం పలికి హృదయపూర్వకంగా అభినందించారు.

ఏపీ గ్రామీణ బ్యాంకులో మీ డబ్బు మీ హక్కు

- జిల్లా ఎల్డీఎం ఆంజనేయులు

విశాలాంధ్ర-రాయచోటి: కేంద్ర ప్రభుత్వం, ఆర్థిక సేవల విభాగం సూచనల మేరకు మీ డబ్బు మీ హక్కు కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ రాయచోటి కార్యాలయంలో నిర్వహించబడిందని జిల్లా ఎల్డిఎం ఆంజనేయులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమిటంటే బ్యాంకులలో గత 10 సంవత్సరముల వరకు లావాదేవిలు జరుపకుండా వున్న ఖాతాలు పునరుద్దంచుకొనవలసినదిగా ప్రజలకు తెలియజేయడమన్నారు. ప్రజలందరు ఈ అవకాశం వినియోగించుకొని ఖాతాలు పునరుద్దరంచుకొనవలసిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, శాఖ నిర్వాహక అధికారి సదాశివ రెడ్డి, వివిధ బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవరు కప్పుకున్న అరటిగెల

విశాలాంధ్ర-తొండూరు: అరటిగెల ప్లాస్టిక్ కవరు కప్పుకుంది. దోమ, రసం పీల్చే పరుగు ఉదృతి తగ్గించుకోవడానికి ఉద్యాన శాఖ కవర్లను ప్రోత్సహిస్తోంది. పంటలను కాపాడుకోవడానికి రైతులు వివిధ రకాల పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తారు. గతంలో పంటలకు అడవి పందుల బెడద ఎక్కువైనప్పుడు చేల చుట్టూ చీరలను కట్టేవారు. ఈ పద్దతి బాగా ఉపయోగపడిందని రైతులు చెబుతున్నారు. అలాగే పంటలను రక్షించుకునేందుకు చేల వద్ద ఖాళీ బీరుసీసాలను వేలాడదీసేవారు. వీటి గలగల శబ్దానికి అడవి జంతువులు రావనేది రైతుల ఆలోచన, ఈ ప్రక్రియ కూడా బాగా పనిచేసిందని అన్నదాతలు వెల్లడిస్తున్నారు. ఇక తాజాగా ఉద్యాన పంటలో అరటి గెలలను కాపాడుకునేందుకు కవర్ల వినియోగం అందుబాటులో వస్తోంది.

ఉద్యాన అధికారి మాటల్లోనే..

కడప జిల్లాలో ఆస్తికి గల రైతులు ఎవరైనా అరటి గెలలకు కవర్లు ఉద్యాన శాఖలో 50శాతం రాయితీతో అందిస్తుందని ఉద్యానాధికారి మల్లేశ్వర రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుకు ఒక హెక్టార్‌కు రూ.25500లు చొప్పున గరిష్టంగా ఒక రైతుకు 2 హెక్టార్ల వరకూ ప్రభుత్వం సబ్సిడీ కార్యక్రమాలు అందిస్తోందన్నారు. కవర్ల వినియోగం వల్ల దోమ, రసం పీల్చే పురుగుల ఉధృతి తగ్గుతుందన్నారు. అరటి గెలలు నాణ్యత వల్ల ఎగుమతులకు తగినట్లు ఉంటుందన్నారు. రైతులకు అప్పుల భారం తగ్గుతుందన్నారు. దీంతో మెరుగైన దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఆసక్తి గల రైతులు 7995086976 సంప్రదించాలని ఆయన కోరారు.

ఆఫీస్ సూపరింటెండెంట్ పదోన్నతుల కౌన్సెలింగ్ ప్రశాంతం

- రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రామగిడ్డయ్య

విశాలాంధ్ర-కడప: కడప పాత రిమ్స్‌లోని మెడికల్ అండ్ హెల్త్ రీజనల్ డైరెక్టర్ కార్యాలయం నందు జోన్-4 పరిధిలో ఆఫీస్ సూపరింటెండెంట్ల పదోన్నతుల కౌన్సెలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగిందని ప్రాంతీయ వైద్య, ఆరోగ్య శాఖ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రామగిడ్డయ్య తెలిపారు. ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ నలుగురు సీనియర్ అసిస్టెంట్లు కౌన్సిలింగ్‌లో పాల్గొనగా ముగ్గురు ఆఫీస్ సూపరింటెండెంట్లుగా పదోన్నతి పొందరన్నారు. ఈ కౌన్సెలింగ్ వివిధ క్యాటగిరీలకు రోస్టర్ ప్రకారం నిర్వహించి ఆర్డర్ కాపిలిచ్చామన్నారు. గ్రీవెన్సిస్‌కి ప్రాధాన్యత ఇచ్చి కౌన్సిలింగ్ చేపట్టామని, ఈ కౌన్సిలింగ్లో ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా సమర్ధవంతంగా కౌన్సిలింగ్ నిర్వహించామని తెలిపారు. కడప రీజినల్ పరిధిలోని కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, తిరుపతి, అనంతపురం, సత్యసాయి జిల్లాల పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఎంఎన్ నాగరత్నమ్మ, ఆఫీస్ సూపరింటెండెంట్ వెంకట సుబ్బమ్మ, సీనియర్ అసిస్టెంట్లు రవికుమార్, సుకేష్, ఆర్డిఓ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోరిక నెరవేరిన వేళ

- ఎమ్మెల్యే షాజహాన్‌కు ఘనస్వాగతం - కాశీరావుపేట నుండి తెలుగు తమ్ముళ్ల భారీ ర్యాలీ

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించిన అనంతరం విజయవాడ నుంచి తిరుపతి మీదుగా మదనపల్లికి వచ్చిన ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు గురువారం నియోజవర్గ తెలుగు తమ్ముళ్లు కాశీరావుపేట వద్ద ఘన స్వాగతం పలికారు. 2021 నుండి మదనపల్లి జిల్లా సాధన సమితి పేరుతో రామసముద్రం నుండి గుర్రంకొండ వరకు పాదయాత్ర చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలుగుదేశం పార్టీలో చేరినప్పటి నుండి మదనపల్లిను జిల్లా కేంద్రంగా ప్రకటించే వరకు విస్మరించబోనని మదనపల్లి ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మదనపల్లికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో భాగంగా మదనపల్లిను జిల్లా కేంద్రంగా ప్రకటిసానని హామీ ఇవ్వడం, ఆశలు పెంచుకున్న నియోజకవర్గ ప్రజల కోసం అసెంబ్లీలో మదనపల్లిని జిల్లాగా ప్రకటించాలని పలుమార్లు అభ్యర్థించారు. మంగళవారం ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి పిలుపు అందుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా హుటాహుటిన విజయవాడ తరలివెళ్లారు. మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో భేటీ అనంతరం మదనపల్లి జిల్లా కేంద్రంగా ప్రకటన వెలువడింది. విజయవాడ నుంచి నేడు మదనపల్లికి చేరుకున్న ఎమ్మెల్యే షాజహాన్ భాషకు తెలుగు తమ్ముళ్లు అశేష జనావాహినితో అపూర్వ స్వాగతం పలికారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో పెద్ద ఎత్తున సందడి చేశారు. మదనపల్లిని జిల్లా కేంద్రంగా ప్రకటించడంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా కృషి జీవితాంతం గుర్తు పెట్టుకుంటామని తెలుగు తమ్ముళ్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాశిరావుపేట నుండి ప్రారంభమైన ర్యాలీ సిటిఎం, ఆరోగ్యవరం, తట్టివారిపల్లి మీదుగా బాలాజీ కాలనీ, ఎస్టేట్, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా టౌన్ బ్యాంక్ సర్కిల్, బెంగళూరు బస్టాండుకు చేరుకున్నారు. అనంతరం బెంగళూరు బస్టాండులో జరిగిన చంద్రబాబుకు ధన్యవాద సభలో ఎమ్మెల్యే ప్రసంగించారు.

తనకంటి జ్యువెలర్స్ కిడ్నాప్ వ్యవహారంలో వసంత్ ఎవరు

- ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తనకంటి జ్యువెలర్స్ సోదరుల కిడ్నాప్ వ్యవహారంలో వసంత్ కుమార్ ఎవరు అని, అతని పాత్ర ఏమిటని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. గురువారం నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో ఇంత జరుగుతున్న డీఎస్పీ అధికారి ఏం చేస్తున్నారని, వసంత్ కుమార్ ఎక్కడ ఉన్నా అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రొద్దుటూరు డీఎస్పీ కార్యాలయంలో సంపత్ అనే వ్యక్తి వచ్చి మాట్లాడారని తనకు సమాచారం ఉందని, పోలీసు అధికారి కాకుండా తుపాకి గురి పెట్టి నిరపరాదులను బెదిరిస్తారా అన్నారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసును వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించారు. ప్రొద్దుటూరు వ్యాపారస్తులు గత ఐదు రోజుల నుంచి భయాందోళనకు గురి అవుతున్నామని తనకు ఫోన్ చేశారని, ఎక్కడ ఏ అవాంఛనీయక సంఘటన జరిగిన తనకు ఫోన్ చేస్తే మీ ఇంటి వద్దకే నేను వస్తానని, మీదట ఇలాంటి చర్యలు జరగకుండా చూసే బాధ్యత తనదే అని ఎమ్మెల్యే వరద పేర్కొన్నారు.

కష్టాలు వింటూ.. వినతులు స్వీకరిస్తూ..

- ప్రజా దర్బార్‌లో ప్రజలకు 'ఎమ్మెల్యే' చైతన్య భరోసా

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: కమలాపురంలోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే పుట్టా చైతన్య రెడ్డి గురువారం నిర్వహించిన ప్రజా దర్బార్ కు తమ సమస్యలు విన్నవించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. ఉదయమే ఇక్కడికి చేరుకొని వినతి పత్రాలతో బారులు తీరారు. ప్రజల కష్టాలు వింటూ ఎమ్మెల్యే వినతులు స్వీకరించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను చైతన్య అడిగి తెలుసుకోవడం ఆకట్టుకుంది. ప్రజా సమస్యల పరిష్కారం ప్రధాన లక్ష్యం. కూటమి ప్రభుత్వం పదేపదే చెబుతున్న విషయం ఇది. అందుకు అనుగుణంగానే ప్రజా దర్బార్ ఏర్పాటు చేసి ఫిర్యాదుల్ని స్వీకరిస్తున్నారు. పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఫిర్యాదుల్లో వైకాపా ప్రభుత్వంలో నష్టపోయినవారే ఉండటం గమనార్హం.. ఆదర్శ నియోజకవర్గంగా కమలాపురం.. రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కమలాపురాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి పేర్కొన్నారు. రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలోని 3 వ వార్డు సచివాలయంలో సివి యుపి యూనిట్ ను ఆర్డిఓ జాన్ ఎర్విన్ తో కలిసి ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు కలలుగన్న స్వర్ణ ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించే దిశగా కమలాపురాన్ని అభివృద్ధి పరుస్తామని ప్రకటించారు. ప్రతి ఇంటికి త్రాగునీరు, విద్య, వైద్యం అందించడంతోపాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చైతన్య వివరించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ తోపాటు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లె వికసిస్తే రాష్ట్రం వికసిస్తుంది

- జమ్మలమడుగు నియోజకవర్గ జనసేన కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: పల్లె వికసిస్తే రాష్ట్రం వికసిస్తుంది..రాష్ట్రం వికసిస్తే ఇంటింటా సౌభాగ్యం వెలుగుతుంది అని జమ్మలమడుగు నియోజకవర్గ జనసేన పార్టీ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక జనసేన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాజోలు నియోజకవర్గంలోని శివకోడూరు గ్రామంలో పల్లె పండుగ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం గ్రామాల సర్వతోముఖ అభివృద్ధి లక్ష్యంతో రూ.6,787 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించబడింది. ఇందులో భాగంగా రూ.5,538కోట్లతో 8,570కి.మీ. కొత్త రహదారులు, రూ.375 కోట్లతో 25,000మినీ గోకులాలు, రూ.4 కోట్లతో 55 కి.మీ. మ్యాజిక్ డ్రైన్లు నిర్మించబడతాయన్నారు. ఈ కార్యక్రమాలతో వికసిత భారత్ -వికసిత ఆంధ్రప్రదేశ్ దిశగా పయనిస్తుందని ఆయన అన్నారు. జనసేన సీనియర్ నాయకులు వై ప్రసాద్, ఆదినారాయణ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

జనవాణితో ఎమ్మెల్యే ముందడుగు

విశాలాంధ్ర-చిట్వేలు: చిట్వేలి మండలంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టనున్నారు. ఎప్పుడూ లేని విధంగా నేరుగా అధికారులతో కలిసి ఒక వేదికను ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కారానికై జనవాని కార్యక్రమం ఎమ్మెల్యే, ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. శుక్రవారం, ఉదయం 9:30 నుండి చిట్వేలి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో భారీ ఎత్తున జనవాని కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు జనసేన నాయకులు ఆనందోత్సాహాల నడుమ జనసైనికులు ఈ కార్యక్రమానికి నిర్వహించేందుకు మండల స్థాయి నాయకులు అన్ని ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీకి సంబంధించిన అతిరథ మహారథులు జనసేనరాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ పగడాల వరలక్ష్మి, పలువురు నాయకులతో శుక్రవారం, ఉదయం నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి చిట్వేలి మండల ప్రజలందరూ వారి వారి సమస్యలతో ఎమ్మెల్యే ముందుకు తీసుకురావాలని ఆ పార్టీ నేతలు ప్రజలకు తెలియజేశారు.